


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 52 | మంగళవారం 7 - 10 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 52 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 7 SUNDAY OCTOBER 2025 | PAGES : 8 | Rs :2-00


### ప్రధాని రాక వేళ ఏపీకి భారీ వరం..

# గేమ్ ఛేంజర్..




అమరావతి: ప్రధాని మోదీ ఈ నెల 16న ఏపీ పర్యటనకు రానున్నారు. శ్రీశైలం ఆలయం సందర్శనతో పాటుగా జీఎస్టీ ర్యాలీలో పాల్గొనేలా షెడ్యూల్ ఖరారైంది. ఇదే సమయంలో ఏపీ కేంద్రంగా భారీ ప్రాజెక్టుకు అనుమతి లభించింది. రక్షణ రంగం ఏపీలో కీలక అడుగు వేయనుంది. దొనకొండ లో బీడీఎల్ సంస్థ రూ 1200 కోట్ల పెట్టుబడితో భారీ స్థాయిలో సమీకృత ఆయుధ వ్యవస్థ, ప్రొపెల్లెంట్ తయారీ యూనిట్ కు నిర్ణయించింది. ఈ ప్రాంతానికి ఈ ప్రాజెక్టు గేమ్ ఛేంజర్ గా నిలవనుంది.కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం మూడో సారి అధికారంలోకి వచ్చిన తరువాత ఏపీకి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోంది. ఆర్దిక సాయంతో పాటుగా ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుల విషయంలో ఆసక్తి చూపుతోంది. తాజాగా ప్రతిష్ఠాత్మక సంస్థ భారత్ డైనమిక్స్ లిమిటెడ్ ప్రకాశం జిల్లా దొనకొండలో భారీ స్థాయి సమీకృత ఆయుధ వ్యవస్థ, ప్రొపెల్లెంట్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది.రూ.1,200 కోట్ల పెట్టుబడితో ఈ ప్రాజెక్ట్ నిర్మాణం కానుంది. మొదటి దశలో రూ.650 కోట్లను, రెండో దశలో రూ.550 కోట్లను వెచ్చించనుంది. మొత్తం రూ.1,200 కోట్లతో ఈ యూనిట్ స్థాపన జరగనుంది. ప్రొపెల్లెంట్ మోటార్లు, సమీకృత ఆయుధ వ్యవస్థల తయారీ, టెస్టింగ్ సదుపాయాలు ఇందులో ఉంటాయి. ప్రాజెక్ట్ అమలు పూర్తి స్థాయిలో జరిగితే రాష్ట్రం రక్షణ పరికరాల తయారీలో దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు దక్కనుంది.బీడీఎల్ యూనిట్ ద్వారా ప్రత్యక్షంగా 600 మందికి, పరోక్షంగా మరో 1,000 మందికి ఉపాధి లభించనుంది. మొత్తం 1,600 మంది ఈ ప్రాజెక్ట్ ద్వారా లబ్ధి పొందనున్నారు.యారీ యూనిట్‌తో పాటు 200 ఎకరాల్లో ఉద్యోగుల కోసం ఆధునిక టౌన్‌షిప్ ఏర్పాటు చేయనుంది. 600 కుటుంబాల కు నివాస సదుపాయాలు కల్పించేందుకు బీడీఎల్ ప్రతిపాదించింది. ప్రాజెక్ట్ కోసం 1,400 ఎకరాల భూమి అవసరమని బీడీఎల్ ప్రభుత్వానికి ప్రతిపాదించింది.దీనిలో ప్రభుత్వం తన దగ్గర ఉన్న 317 ఎకరాలను ఎకరాకు రూ.7.73 లక్షల చొప్పున కేటాయించనుంది. మొత్తం 1,346.67 ఎకరాలను ఈ ప్రాజెక్ట్ కోసం ఇవ్వడానికి ప్రభుత్వం అంగీకరించింది. సెన్సర్లు, కమ్యూనికేషన్ పరికరాలు, క్షిపణులు, తుపాకులు వంటి వివిధ ఆయుధ వ్యవస్థలను సమన్వయ పరిచే ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ సిస్టమ్స్ తయారీ ఈ యూనిట్‌లో ప్రధానంగా జరుగుతుంది. 2028 మార్చి నాటికి నిర్మాణం పూర్తి చేసి, అదే ఏడాది సెప్టెంబరు నాటికి ఉత్పత్తి ప్రారంభం అవుతుంది.

### ముంబైలో ట్రాఫిగురా సీఈవో సచిన్ గుప్తాతో

# మంత్రి నారా లోకేశ్ భేటీ!



- ముంబై పర్యటనలో ఉన్న ఏపీ మంత్రి నారా లోకేశ్
- ట్రాఫిగురా సీఈవోకు ఏపీలో ఉన్న అవకాశాలను వివరించిన లోకేశ్
- వివిధ అంశాలపై విజ్ఞప్తి

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో పోర్టు ఆధారిత మౌలిక సదుపాయాల రంగంలో భారీగా పెట్టుబడులు పెట్టాలని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ ప్రపంచ వాణిజ్య దిగ్గజ సంస్థ ట్రాఫిగురాను ఆహ్వానించారు. నారా లోకేశ్ ప్రస్తుతం ముంబై పర్యటనలో ఉన్నారు. ఇందులో భాగంగా ఆయన లాజిస్టిక్స్, చమురు, ఖనిజాలు, ఆహార ఉత్పత్తుల ఎగుమతుల్లో పేరెన్నికగన్న ట్రాఫిగురా ఇండియా సీఈవో సచిన్ గుప్తాతో ప్రత్యేకంగా సమావేశమై రాష్ట్రంలోని అవకాశాలను వివరించారు.2024-25 ఆర్థిక సంవత్సరంలో 243.2 బిలియన్ డాలర్ల వ్యాపార కార్యకలాపాలు నిర్వహించిన ట్రాఫిగురా... ఈ ఏడాది ఏప్రిల్ నెలలో ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్ తో 1.4 బిలియన్ డాలర్ల విలువైన ఎల్ఎన్‌జీ సరఫరా ఒప్పందం చేసుకుంది. విశాఖ పట్నం పోర్టు నుంచి బొగ్గు, జింక్, అల్యూమినియం వంటి వస్తువులను ఎగుమతి చేస్తోంది. ట్రాఫిగురా సంస్థ ఆయిల్, పెట్రోలియం ఉత్పత్తుల రవాణా, మెటల్, మినరల్స్, బల్క్ కమాడిటీస్ రవాణా, గ్యాస్, పవర్, రెన్యువబుల్ ఎనర్జీ, షిప్పింగ్, లాజిస్టిక్స్ రంగాల్లో వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ట్రాఫిగురా ప్రపంచ వ్యాప్తంగా వ్యవసాయ ఉత్పత్తుల వాణిజ్యాన్ని విస్తరిస్తున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ లో కోల్డ్ స్టోరేజి, ఎగుమతి మౌలిక సదుపాయాల రంగంలో పెట్టుబ డులు పెట్టాల్సిందిగా మంత్రి లోకేశ్ ఆహ్వానించారు. భారత్ లో ఏపీ ప్రధాన బియ్యం ఉత్పత్తిదారు మాత్రమే కాకుండా, దేశంమొత్తం మీద 70 శాతం రొయ్యలు ఏపీలోనే ఉత్పత్తి అవుతున్నాయని తెలిపారు. విశాఖపట్నం, కాకినాడ పోర్టుల్లో సరుకు నిల్వలకు అధునాతన వేర్ హౌసింగ్ మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని ట్రాఫిగురా వర్గాలను కోరారు.పునరుత్పాదక ఇంధన రంగంలో దూసుకుపోతున్న ఏపీలో విద్యుత్ వాణిజ్యంలో భాగస్వామ్యం వహించాలని, కాకినాడ లేదా విశాఖపట్నంలో ఎల్ఎన్‌జీ రీగ్యాసిఫికేషన్ టెర్మినల్‌ను ఏర్పాటుచేసి గ్యాస్ ఆధారిత విద్యుత్ ఉత్పత్తికి సహకారం అందించాలని కోరారు. విశాఖపట్నం పోర్టు నుంచి ఈ ఏడాది 82.62 మిలియన్ టన్నుల సరుకు రవాణా నమోదైన నేపథ్యంలో... విశాఖలో కమోడిటీ ట్రేడింగ్ డెస్క్ ఏర్పాటుచేసే అంశాన్ని పరిశీలించాల్సిందిగా మంత్రి లోకేశ్ విజ్ఞప్తిచేశారు.

## నవంబర్ 11న జూబ్లీహిల్స్ ఉపఎన్నిక... 14న ఫలితాలు





తెలంగాణ రాష్ట్రంలోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నికల షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం విడుదల చేసింది. నవంబర్ 11వ తేదీన పోలింగ్, 14న ఓట్ల లెక్కింపు జరగనుంది. తెలంగాణతో సహా వివిధ రాష్ట్రాల్లోని 8 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరగనున్నాయి. సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో జూబ్లీహిల్స్ ఉపఎన్నిక అనివార్యమైంది.ఈ నెల 13న ఉప ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల చేస్తారు. నామినేషన్ దాఖలుకు ఈ నెల 21 వరకు గడువు ఉంది. నామినేషన్ల పరిశీలన ఈ నెల 22న చేపట్టనుండగా, నామినేషన్ల ఉపసంహరణ గడువు అక్టోబర్ 24. నవంబర్ 11న పోలింగ్, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు ఉంటుంది.తెలంగాణతో పాటు జమ్ము కశ్మీర్, ఒడిశా, ఝార?ండ్, మిజోరాం, పంజాబ్, రాజస్థాన్ లో కూడా ఉప ఎన్నికలు జరగనున్నాయి. అన్ని రాష్ట్రాల్లోని ఉప ఎన్నికలు, ఫలితాలు ఒకే రోజు వెలువడనున్నాయి. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 3,92,669 మంది ఓటర్లు ఉన్నారు.

### నేను ఓడిపోయినప్పుడు

# ఆయన నాకు అండగా నిలబడ్డారు: పవన్ కల్యాణ్

- కర్ణాటకలో జస్టిస్ గోపాల గౌడ అమృత మహోత్సవం
- వేడుకలకు హాజరైన పవన్ కల్యాణ్
- రాజకీయాల్లో ఓడినప్పుడు తన భుజం తట్టి ధైర్యం చెప్పారని వెల్లడి
- జనసేన సిద్ధాంతాలకు గౌడ బలమైన మద్దతుదారుడన్న పవన్
- నల్లమల, భూసేకరణ పోరాటాల్లో ఆయన దిశానిర్దేశం చేశారని కితాబు



అమరావతిరాజకీయాల్లోకి వచ్చి తొలి ప్రయత్నంలో ఓడిపోయినప్పుడు, 'బలంగా ఉండు, మంచి రోజులు వస్తాయి' అని తన భుజం తట్టి ధైర్యం చెప్పిన వ్యక్తి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ వి. గోపాల గౌడ అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గుర్తు చేసుకున్నారు. కర్ణాటకలోని చిక్కబళ్లాపూర్ జిల్లా చింతామణిలో జరిగిన జస్టిస్ వి. గోపాల గౌడ అమృత మహోత్సవంలో పవన్ కల్యాణ్ పాల్గొని ప్రసంగించారు. జస్టిస్ గోపాల గౌడ కేవలం మాజీ న్యాయమూర్తి మాత్రమే కాదని, పాలకుల తప్పులను, రాజ్యాంగ ఉల్లంఘనలను నిర్భయంగా ప్రశ్నించే ఒక నిత్య పోరాట యోధుడని ఆయన కొనియాడారు. జనసేన పార్టీ సిద్ధాంతాలను, విలువలను జస్టిస్ గోపాల గౌడ ఎంతగానో గౌరవిస్తారని పవన్ తెలిపారు. గతంలో భూసేకరణ చట్టం, నల్లమల యురేనియం తవ్వకాలు వంటి అంశాలపై జనసేన చేసిన పోరాటాల్లో ఆయన పాల్గొని దిశానిర్దేశం చేశారని గుర్తు చేశారు. ఆ స్ఫూర్తే తమ పోరాటానికి బలమైందన్నారు. గత ప్రభుత్వ హయాంలో మూడు రాజధానుల ఆలోచనపై కూడా ఆయన న్యాయప రమైన అంశాలను నిక్కచ్చిగా వివరించారని చెప్పారు.కార్మికుడికి ఉద్యోగం అంటే కేవలం జీతం కాదని, అది అతని గౌరవం, భద్రత అని చాటిచెప్పిన మహనీయుడు జస్టిస్ గోపాల గౌడ అని పవన్ ప్రశంసించారు. అక్రమంగా తొలగించిన కార్మికుడికి పరిహారం కాకుండా, తిరిగి ఉద్యోగం కల్పించాలని హైకోర్టు తీర్పును తోసిపుచ్చుతూ ఆయన ఇచ్చిన తీర్పును ఈ సందర్భంగా గుర్తు చేశారు.తాను ఉపముఖ్యమంత్రి అయిన తర్వాత జస్టిస్ గోపాల గౌడ ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపారని పవన్ వెల్లడించారు. ఆయన వంటి మహానుభావుల సహకారం, పరిచయం జనసేన పార్టీకి, రాబోయే తరాల భవిష్యత్తుకు పెద్ద అండ అని పేర్కొన్నారు.

## పోలవరం నిర్వాసితులకు పునరావాసంపై మంత్రి నిమ్మల కీలక ప్రకటన



అమరావతి: ఆంధ్రప్రదేశ్ జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును 2027 డిసెంబర్ నాటికి పూర్తి చేసి, ప్రధానమంత్రి చేతుల మీదుగా జాతికి అంకితం చేయడమే లక్ష్యంగా ముందుకెళుతున్నామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. తాజాగా ఢిల్లీలో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో భేటీ అయిన అనంతరం ఆయన ఈ విషయాలు వెల్లడించారు.కేంద్ర మంత్రి పాటిల్‌తో జరిగిన సమావేశంలో పోలవరం పనుల పురోగతి, పెండింగ్‌లో ఉన్న డిజైన్ల అనుమతులపై చర్చించినట్లు మంత్రి నిమ్మల తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో పనులు జరుగుతున్న తీరు పట్ల కేంద్ర మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారని, ప్రాజెక్టుకు కేంద్రం ఇచ్చే ప్రతి పైసాను సద్వినియోగం చేస్తున్నామని వివరించినట్లు చెప్పారు. ప్రాజెక్టు పనులను స్వయంగా పర్యవేక్షించేందుకు రావాలని కోరగా, బీహార్ ఎన్నికల తర్వాత వస్తానని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని పేర్కొన్నారు.పోలవరం ప్రాజెక్టులో అత్యంత కీలకమైన నిర్వాసితుల పునరావాసంపై కూడా ప్రభుత్వం స్పష్టమైన ప్రణాళికతో ఉందని మంత్రి నిమ్మల వివరించారు. 2026 మే నెలాఖరు నాటికి రూ.900 కోట్ల వ్యయంతో 28,946 మందికి పునరావాసం కల్పిస్తామని, 2027 మార్చి నాటికి పునరావాస ప్రక్రియను పూర్తిగా ముగిస్తామని హామీ ఇచ్చారు.

### రెండు దశల్లో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు..

# నవంబర్ 14న ఓట్ల లెక్కింపు



అమరావతి: బీహార్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. నవంబర్ 6, 11 తేదీల్లో రెండు దశల్లో ఎన్నికలు జరుగుతాయని, నవంబర్ 14న ఫలితాలు ప్రకటిస్తామని భారత ఎన్నికల కమిషన్ సోమవారం తెలిపింది. కేంద్ర ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషితో కలిసి ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ మీడియాకు పోలింగ్ తేదీలు, ఇతర వివరాలను వెల్లడించారు.బీహార్‌లో మొత్తం 243 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. ప్రస్తుత అసెంబ్లీ గడువు వచ్చే నెల చివరి వారంతో ముగియనుంది. ఈ ఎన్నికలు ప్రశాంత వాతావర ణంలో, సజావుగా సాగుతాయని బీహార్ ఓటర్లకు హామీ ఇస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఓటరు జాబితా సవరణ తర్వాత జరుగుతున్న మొదటి అసెంబ్లీ ఎన్నిక ఇది అని, 14 లక్షల మంది కొత్త ఓటర్లతో కలిపి మొత్తం 7.43 కోట్ల ఓటర్లు ఉన్నట్లు తెలిపారు.ఓటరు జాబితా సవరణ నేపథ్యంలో తుది ఓటర్ల జాబితాను అన్ని రాజకీయ పార్టీలకు ఇచ్చినట్లు స్పష్టం చేశారు. ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ప్రారంభానికి ముందు 10 రోజుల వరకు ఓటర్ల జాబితాలో దిద్దుబాట్లకు అవకాశం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే నకిలీ సమాచారాన్ని ఎదుర్కోవ డానికి ఈసీ సిద్ధంగా ఉందని వెల్లడించారు. గతంలో కంటే భిన్నంగా ఈసారి ప్రతి నియోజకవర్గానికి ఒక పరిశీలకుడిని నియమించినట్లు చెప్పారు. 2020లో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు మూడు దశల్లో జరిగాయి. ఏ పార్టీకి స్పష్టమైన ఆధిక్యత రాలేదు. దీంతో జేడీయూ, బీజేపీ కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. నితీశ్ కుమార్ ముఖ్యమంత్రిగా ప్రమాణం చేశారు. నితీశ్ కుమార్ రెండేళ్ల తర్వాత బీజేపీని వీడి ఆర్జేడీ, కాంగ్రెస్ పార్టీలతో కలిశారు. ఆ బంధం ఎక్కువ రోజులు నిలువలేదు. 2024 జనవరిలో బీజేపీతో కలిసి నితీశ్ కుమార్ మళ్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు.అక్టోబర్ 18, 28 తేదీల్లో దీపావళి, ఛాత్ పండుగలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో వీటిని దృష్టిలో పెట్టుకుని ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను సిద్ధం చేసిందని భావిస్తున్నారు. ఒక్కో పోలింగ్ బూత్‌లో 1,200 మంది ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. పోలింగ్ కేంద్రాలను ఎన్నికల సంఘం 90,000కు పెంచింది.

### జగన్ కోసం రంగంలోకి..

# కొత్త వ్యూహకర్త



## ఏరి కోరి, మారుతున్న లెక్కలు..!

అమరావతి: ఏపీ రాజకీయం ఆసక్తి కరంగా మారుతోంది. కూటమి పార్టీలు జగన్ లక్ష్యంగా కొత్త వ్యూహాలను అమలు చేస్తున్నాయి. ఇదే సమయంలో జగన్ అలర్ట్ అయ్యారు. గతంలో చేసిన పొరపాట్లను సరి చేసుకుంటూ.. తిరిగి రాజకీయంగా తన ప్రణాళికలు అమలుకు సిద్దం అవుతున్నారు. అందులో భాగంగా కొత్తగా రాజకీయ వ్యూహకర్త ను ఖరారు చేసినట్లు సమాచారం. 2019, 2024 ఎన్నికల్లో వైసీపీ కోసం ఐ ప్యాక్ పని చేసింది. సారధులు మాత్రం మారారు. ఫలితాలు వేర్వేరుగా వచ్చాయి. దీంతో, జగన్ రాజకీయ వ్యూహకర్త ఎంపిక.. తాజా వ్యూహాలు ఆసక్తి కరంగా మారుతున్నాయి.మాజీ సీఎం జగన్ తిరిగి కొత్త వ్యూహాలకు పదును పెడుతున్నారు. రాజకీయంగా కీలక నిర్ణయాలను తీసుకుంటున్నారు. 2019-24 కాలంలో రాజకీయంగా చేసిన పొరపాట్లను సరి చేసుకుంటూ.. ఈ సారి అధికారంలోకి వస్తే కేడర్ కే తొలి ప్రాధాన్యత ఉంటుందని జగన్ భరోసా ఇస్తున్నారు. కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న కొన్ని నిర్ణయాలకు వ్యతిరేకంగా నిరసనలకు పిలుపునిస్తున్నారు.తాజా గా మెడికల్ కాలేజీలను పీపీపీ విధానంలో చేపట్టటాన్ని జగన్ వ్యతిరేకిస్తున్నారు. ఇదే సమయంలో పార్టీ బలోపేతం.. కొత్త వ్యూహాలతో ముందుకు వెళ్లేందుకు తిరిగి రాజకీయ వ్యూహకర్త నియామకం పైన జగన్ ఫోకస్ చేసారు. 2019 లో ప్రశాంతి కిశోర్ టీం... 2024 లో రుషిరాజ్ సింగ్ టీం జగన్ కోసం పని చేసాయి. కానీ 2019లో గెలిచిన జగన్... 2024 లో ఓడిపోయారు.2024 ఎన్నికలకు ముందు అనూహ్యంగా ఢిల్లీ లోని ఒక కీలక నేత జోక్యంతో ప్రశాంత్ కిశోర్ నాడు చంద్రబాబును కలిసారు. ఆ సమయంలో జరిగిన ఒప్పందం మేరకు ఎన్నికలు పూర్తయ్యే వరకు హైదరాబాద్ లోనే మకాం వేసి జగన్ ను ఓడించే వ్యూహాలను కూటమికి ప్రశాంత్ కిశోర్ అందించి .. విజయం లో కీలక పాత్ర పోషించారు. మద్యం, లాండ్ టైటిల్ యాక్ట్, పెన్షన్ల పెంపు, వాలంటీర్లకు హామీలు వంటి ఆలోచనలు ప్రశాంత్ కిశోర్ సలహాలుగా టీడీపీ నేతల సమాచారం. కొద్ది నెలల క్రితం లోకేష్ ఢిల్లీ పర్యటనలోనూ ప్రశాంత్ కిశోర్ ను కలిసారు. ప్రస్తుత రాజకీయాల పైన చర్చించి సూచనలు.. సలహాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇటు టీడీపీకి 2024 ఎన్నికల ముందు నుంచి పని చేస్తున్న రాబిన్ శర్మ టీం షో టైం కన్సల్టెన్సీ ఇప్పటికీ కొనసాగుతోంది.ఇక, ఎన్నికల్లో ఓటమి తరువాత ఎక్కువగా బెంగళూరులో ఉంటున్న జగన్..

ఇక రాజకీయంగా తన కార్యాచరణ అమలుకు సిద్దం అవుతున్నారు. అందులో భాగంగా ఐ ప్యాక్ లో ప్రశాంత్ కిశోర్ కు సహచరుడిగా పని చేసిన ఒక ప్రముఖ రాజకీయ వ్యూహకర్త తో తన పార్టీకి సేవలు అందించేలా ఒప్పందం చేసుకున్నట్లు పార్టీ ముఖ్య నేతల సమాచారం. 2029 ఎన్నికల వరకు ఆ వ్యూహకర్త సేవలు అందించేలా నిర్ణయం జరిగినట్లు తెలుస్తోంది.ఇక దశలో గతంలో పని చేసిన రిషి రాజ్ సింగ్ తిరిగి సేవలు అందించేందుకు ముందుకు వచ్చినట్లు పార్టీలో ప్రచారం సాగింది. దీని పైన జగన్ ఆసక్తిగా లేరని సమాచారం. ఈ కారణంగానే ఇప్పుడు ఈ సీనియర్ వ్యూహకర్తతో ఒప్పందం ఖరారైనట్లు తెలుస్తోంది. ఈ నిర్ణయం పైన జగన్ పార్టీ ముఖ్యుల కు త్వరలో వెల్లడించే అవకాశం ఉంది. అదే విధంగా జగన్ ఇక పార్టీ కేడర్ - ప్రజల్లోనే ఉండేలా కార్యాచరణ సిద్దం చేస్తున్నారు. ఇక.. ఈ సమయంలోనే జగన్ తీసుకునే నిర్ణయాల పైన పార్టీలో ఆసక్తి కనిపిస్తోంది.

# వ్యర్ధాలను పద్ధతి ప్రకారం తొలగించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నాం: కలెక్టర్ వినోద్ కుమార్



రాయల్ జర్నలిజం (బాపట్ల) అక్టోబర్ 06 : పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పగలు, రాత్రి తేడా లేకుండా క్లాప్ మిత్రులు పనిచేయడం ద్వారానే బాపట్ల జిల్లాకు విరివిగా అవార్డులు లభించాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర అవార్డుల ప్రదానోత్సవం స్థానిక కమ్మ కళ్యాణ మండపంలో సోమవారం జరిగింది. వేడుకల ప్రారంభ సూచికగా జిల్లా కలెక్టర్ జ్యోతిని వెలిగించి, గాంధీజీ చిత్రపటానికి పుష్పమాలతో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్వచ్ఛ ఆంధ్ర అవార్డులకు ఎంపికైన వారికి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డులు ప్రదానం చేశారు. ప్రజల ఆరోగ్యం, విద్యా, వైద్య రంగాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని జిల్లా కలెక్టర్ చెప్పారు. రానున్న మూడు నెలలలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధిస్తున్నట్లు ప్రకటించారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగం నిషేధం కొనసాగుతుందన్నారు. వ్యర్ధాలను పద్ధతి ప్రకారం తొలగించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. చెత్త సంపద కేంద్రాలు సమర్ధంగా నిర్వహిస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గౌ.నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కె పవన్ కళ్యాణ్ నేతృత్వంలో జనవరి 25వ తేదీన ప్రారంభమైన స్వచ్ఛంధ్ర కార్యక్రమాలు సమర్థంగా ముగించుకున్నామన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర 2047 లక్ష్యాలలో భాగంగా ఈ కార్యక్రమాలు నిర్వహించినట్లు వివరించారు. ప్రతి నెల ఒక అంశాన్ని ప్రాధాన్యతగా తీసుకుని లక్ష్యాల సాధన దిశగా ముందుకు వెళ్లామన్నారు. ప్రజాప్రతితులు, అధికారులు సంయుక్తంగా పనిచేశారని ఆయన ప్రశంసించారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలలో కె పి ఐ సి పక్కాగా అమలు జరుగుతుందన్నారు. అవార్డులు సాధించేలా కృషిచేసిన క్లాప్ మిత్రులను సన్మానించుకోవడం శుభపరిణామం అన్నారు. స్వాతంత్ర్యం కంటే పారిశుద్ధ్యం ముఖ్యమని, పరిసరాల పరిశుభ్రతతోనే మనస్సు ప్రశాంతంగా ఉంటుందని, అప్పుడే నిజమైన స్వేచ్ఛ లభిస్తుందని గాంధీజీ మాటలను ఆయన మననం చేసుకున్నారు. రానన్న రోజుల్లో బాపట్ల జిల్లా అన్ని రంగాలలో రాష్ట్రంలోనే తృతీయ స్థానంలో నిలవాలన్నారు. ఇందుకోసం అధికారులు, ఉద్యోగులంతా కృషి చేయాలన్నారు. ప్రజా ఉద్యమంగా మారిన పరిశుభ్రతను ముందుకు తీసుకెళ్తామని కలెక్టర్ చెప్పారు. వైద్య ఆరోగ్యశాఖ, పర్యావరణం, రవాణా, పరిశ్రమలు, గ్రామీణ అభివృద్ధి అధికారులను ఏకతాటిపైకి తీసుకురావడంలో ఈ కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడ్డాయన్నారు. వ్యర్ధాలను వనరులుగా మార్చడం, పరిశ్రమలలో పచ్చదనం సమర్ధంగా అమలు చేయడం సంతోషదాయకమన్నారు. ఆరోగ్యకరమైన పోటీలో జవాబుదారీతనంతో అధికారులు చక్కగా పనిచేశారని అభినందించారు. పారిశుద్ధ్య కార్మికులను అవార్డులతో ప్రశంసించడం ద్వారా వారిలో స్ఫూర్తి నింపుతున్నామన్నారు. బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలంలోని కావూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాష్ట్రస్థాయి స్వచ్ఛత అవార్డు సాధించడం అభినందనీయమన్నారు. జిల్లాలో వివిధ రంగాలకు 49 అవార్డులు లభించడం సంతోషదాయకం అన్నారు. మీరంతా పరిశుభ్రమైన బాపట్ల జిల్లాకు రూపశిల్పులుగా ఉన్నారని అభినందించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రణాళికబద్ధంగా ఎఫ్ ఎస్ టి పి లు ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేశామన్నారు. 146 గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. గాంధీజీ స్ఫూర్తితో పారిశుద్ధ్య కార్యక్రమాలు జిల్లాలో సమర్ధంగా నిర్వహించామని ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్ తెలిపారు. పారిశుద్ధ్య కార్మికుల వల్లనే ప్రజలు ఆరోగ్యంగా ఉన్నారన్నారు. బాపట్ల జిల్లాలో చెత్త సంపద కేంద్రాల నిర్వహణ సమర్ధంగా కొనసాగుతోందన్నారు. మొక్కలు నాటడం, పెంచడం ద్వారా పర్యావరణ ఆహ్లాదంగా మారుతుందన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయం పరిశుభ్రంగా ఉంచుకున్నామన్నారు. ఆదర్శమైన జిల్లాగా బాపట్లను తీర్చిదిద్దడానికి యంత్రాంగం కంకణబద్ధులై ఉండడం శుభ పరిణామం అని బుడా చైర్మన్ చలగాల రాజశేఖర్ బాబు తెలిపారు. పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో బాపట్ల జిల్లా తమ వంతు పాత్ర పోషిస్తున్నదన్నారు. సమాజం పరిశుభ్రంగా ఉండడానికి నిత్యం కష్టపడే పారిశుద్ధ్య కార్మికులను సన్మానించడం అభినందనీయమన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛఆంధ్ర కార్యక్రమాలతో పరిశుధ్యానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు. పరిశుద్ధ కార్యక్రమాల నిర్వహణలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు సాగడం సంతోషదాయకమని రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ నారాయణ భట్టు తెలిపారు. సమాజం కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సంకల్పించడం ద్వారా మంచి ఫలితాలు లభిస్తాయన్నారు. ప్రతి ఇంటి వద్దనే తడి, పొడి చెత్తను వేరుపరిచి, రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛతకు పెద్దపీట వేసిందని మున్సిపల్ కమీషనర్ రఘునాథరెడ్డి చెప్పారు. ప్రభుత్వ కార్యక్రమాలలో స్వచ్ఛంద సంస్థలు భాగస్వాములు కావడం సంతోషదాయకమన్నారు. చెత్తను తొలగించే విధానానికి స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం పేరుతో సమర్ధంగా నిర్వహించిందన్నారు. విశేషంగా పనిచేసిన కార్మికులను సన్మానించడం సంతోషదాయకం అన్నారు. గాంధీజీ కలల కన్నా స్వచ్ఛభారత్ వైపు కేంద్రం అడుగులు వేస్తుందని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ ఎం వెంకటరమణ తెలిపారు. పరిసరాల బాగుంటే, ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని భావించి రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛంద కార్యక్రమాలను సమర్ధంగా నిర్వహించిందన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలన్నారు. తద్వారా పర్యావరణాన్ని కాపాడవచ్చని వివరించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పూర్తిగా నిషేధించాల్సిన అవసరం ఉందని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ చిన్న శ్రీనివాసరావు తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలు జిల్లాలో బాగా జరిగాయన్నారు. పరిసరాల పరిశుభ్రంగా ఉంచేవారిని సన్మానించడం సంతోషదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఆర్డిఓ పి గ్లోరియా, డిపిఓ ప్రభాకర్ రావు, వివిధశాఖల జిల్లా అధికారులు, అవార్డు గ్రహీతలు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతతో పనిచేయాలి

## జిల్లా కలెక్టర్ డా.వినోద్ కుమార్



రాయల్ జర్నలిజం (బాపట్ల) అక్టోబర్ 06 : సోమవారం, స్థానిక కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. వి.వినోద్ కుమార్ పాల్గొన్నారు. ప్రజా సమస్యల వినతి పత్రాలను వారు స్వయంగా స్వీకరించి, కొన్నింటికి తక్షణమే పరిష్కార మార్గం చూపించారు. కొన్నింటిని సంబంధిత శాఖ అధికారులకు అందించి ప్రతి వినతిని తక్షణమే పరిష్కరించేలా పనిచేయాలని ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. పి జి ఆర్ ఎస్ లో వచ్చే సమస్యలను నాణ్యతతో పరిష్కరించాలని ఆయన అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నాణ్యత చూపని అధికారులపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అధికారులను హెచ్చరించారు. మండల స్థాయిలో పిజిఆర్ఎస్ లో వచ్చిన అర్జీలను నూరు శాతం నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. వి వినోద్ కుమార్ మండల స్థాయి అధికారులను ఆదేశించారు. పీజీఆర్ఎస్ లో వచ్చే సమస్యలను అధికారులకు ఈ ఆఫీస్ ద్వారా పంపడం జరుగుతుందని, వారు ఆ సమస్యకు సంబంధించి క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆ సమస్యలను పరిష్కరించాలని, సంబంధిత ఫోటోలను, వీడియోలను ఈ ఆఫీస్ లో అప్లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. కాల్ సెంటర్లో (1100) నమోదైన అర్జీల పరిష్కారంపై జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. సమస్యలను పరిష్కారంలో అధికారులు వేగంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. జిల్లాలో గిరిజనులకు సంబంధించిన సమస్యలు ఎక్కువగా ఉన్నాయని, వారి కోసం ప్రత్యేకమైన గ్రీవెన్స్ నిర్వహించడం జరుగుతుందని, ఆ సమస్యలను గిరిజన సాంఘిక సంక్షేమ శాఖ అధికారి మరియు ఇన్చార్జి పి డి డి ఆర్ డి ఏ సమన్వయం చేసుకొని గిరిజనుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. వి. వినోద్ కుమార్ అధికారులకు సూచించారు. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా ప్రచారం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ అధికారులకు సూచించారు. గ్రామ, సచివాలయ పరిధిలో సమావేశాలు ఏర్పాటుకు షెడ్యూల్ తయారు చేయాలని ఆయన ఎంపీడీవోలకు సూచించారు. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై ట్రాక్టర్ ర్యాలీ, మేళాలు, వస్తువుల ప్రదర్శన, ఎంఎస్ఎమ్ఈ యూనిట్లు, ఒక జిల్లా ఒక ఉత్పత్తి, సెలూన్లు,యోగ సెంటర్ల లో ధరల వివరాలను ప్రదర్శించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ప్రైవేట్ ఆస్పత్రులలో ఇన్సూరెన్స్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లాస్థాయిలో వస్తు ఉత్పత్తుల, ధరలపై ఎగ్జిబిషన్ ఏర్పాటుకు షెడ్యూల్ తయారు చేయాలన్నారు. జిల్లా, మండల స్థాయిలో డిస్ట్రిబ్యూటర్ల కు జిఎస్టి పై సమావేశాలు నిర్వహించాలన్నారు. ప్రతి పాఠశాలలోనూ, కళాశాలలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, డిబేట్లు, పెయింటింగ్ పోటీలు నిర్వహించాలన్నారు. సోషల్, ఎకనామిక్స్ పై 40 నిమిషాల నిడివి గల వీడియోలను తయారు చేసి విద్యార్థులకు అవగాహన కల్పించే విధంగా ప్రదర్శించాలని ఆయన తెలిపారు. సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ ప్రచార కార్యక్రమంలో భాగంగా రోజువారి నిర్దేశిత ప్రచార కార్యక్రమాలను నిర్వహించి వాటిని ఆన్లైన్లో నమోదు చేయాలని ఆయన అధికారులకు సూచించారు. అద్దంకి నియోజకవర్గం లోని ఏడు సబ్ స్టేషన్ పరిధిలో పీఎం కుసుమ పథకమునకు భూ సేకరణ సంబంధించి రైతులతో బుధవారం నాటికి అగ్రిమెంట్లు పూర్తిచేసుకుని శనివారం పనులు మొదలు పెట్టాలని వాటికి సంబంధించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.వి. వినోద్ కుమార్ ఏపీ సిపిడిసిఎల్ ఎస్ఈని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సంయుక్త కలెక్టర్ జి. గంగాధర్ గౌడ్, ఇంచార్జ్ పిడి డిఆర్డిఏ లవన్న, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియా మరియు అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.







### అర్జీదారుల సమస్యలను..

# నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలి: జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్





రాయల్ జర్నలిజం (బాపట్ల) అక్టోబర్ 06 : ప్రజా సమస్యల పరిష్కారించడంలో జవాబుదారీతనంతో వ్యవహరించాలని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఎస్పీ నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 64 మంది అర్జీ దారులు వారి సమస్యలను ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కి విన్నవించుకున్నారు. వారి అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించిన ఎస్పీ సంబంధిత అధికారులకు ఫోన్ చేసి అర్జీలను చట్టపరిధిలో విచారించి నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో జవాబుదారీతనంతో వ్యవహరించాలని అధికారులకు ఎస్పీ తెలిపారు. ప్రజల నుండి భూవివాదాలు, కుటుంబ కలహాలు, ఆర్థిక లావాదేవీలు ఇతర పలు సమస్యలపై వచ్చిన అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలన్నారు. అర్జీలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించబోమని జిల్లా పోలీస్ అధికారులను హెచ్చరించారు. అర్జీలను పరిష్కరించేందుకు తీసుకున్న చర్యలకు సంబందించిన నివేదికను జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంకు పంపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీఎస్ డిఎస్పీ పి.జగదీష్ నాయక్, పిజిఆర్ఎస్ సెల్ ఇన్స్పెక్టర్ యు.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.




### నగరంలోని ప్రతి వార్డులో పార్క్ ఉండే విధంగా

# ప్రణాళికలు సిద్ధం చేయాలి: కలెక్టర్ వినోద్ కుమార్

- అహ్లాదకరమైన వాతావరణము కల్పించేలా పట్టణం లో ఎక్కువగా పార్కులు అభివృద్ధి చేయాలి
- యుతుకు ఉపయోగ పడే విదంగా పార్కుల అభివృద్ధి చేయాలి
- ఈనెల 20 న వివేకానంద మున్సిపల్ పార్క్ ప్రారంభోత్సవం
- సెలవుల రోజులలో పిల్లలు ఆనందంగా ఆడుకునేలా పార్క్ లు సిద్ధం చేయాలి

రాయల్ జర్నలిజం (బాపట్ల) అక్టోబర్ 06 : బాపట్ల పట్టణ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కలిగించేలా పట్టణంలో పార్క్ లు అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ మున్సిపల్ కమిషనర్ కు చూచించారు. సోమవారం రాత్రి పట్టణం లోని వివేకానంద కాలని లో మున్సిపల్ పార్క్ లో జరుగుతున్న అభివృద్ధి పనులను మున్సిపల్ కమిషనర్ జి.రఘునాధ్ రెడ్డితో కలసి కలెక్టర్ పార్క్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పట్టణ ప్రజలకు మంచి ఆహ్లాదకరమైన వాతావరణము కల్పించేలా పట్టణం లో ఎక్కువగా పార్కులు అభివృద్ధి చేయా లని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. వివేకానంద మున్సిపల్ పార్క్ ను ఈ నెల 20 న ప్రారంభోత్సవం చేయాలని అంతలోగా వేగవంతంగా పనులు పూర్తి చేయాలన్నారు. ప్రతి ఆదివారం పిల్లలు పార్కవచ్చే విదంగా పార్కులు సిద్ధం చేయాలన్నారు. పిల్లలకు సంబంధించి ఎక్కువ ఆట వస్తువులు కలిగిన పరికరాలను పార్క్ లో ఏర్పాటు చేసినచో పిల్లలు ఆదివారం పార్క్ వచ్చి ఆనందంగా సంతోషంగా ఆటలాడు కోవడం జరుగుతుందన్నారు. పిల్లలతో పాటు వచ్చే నానమ్మలు అమ్మమ్మలు పార్కులో వాకింగ్ చేసే విధంగా ట్రాక్ ఏర్పాటు చేయాలని, అదేవి ధంగా యువతకు ఉపయోగపడే జిమ్ము పరికరా లను కూడా సిద్ధం చేయాలని ఆదేశించారు. నగరంలో ప్రతి వార్డులో పార్క్ ఉండే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని, పట్టణ పరిధిలో ప్రభుత్వ భూములు ఎక్కడ ఎక్కడ ఉన్నాయని పరిశీలించాలని ఆర్డీఓ ను మరియు తహశీల్దార్ కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట ఆర్డీఓ పి.గ్లోరియా, తహశీల్దార్ సలీమా, మున్సిపల్ డి.ఈ, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



# భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్



రాయల్ జర్నలిజం (బాపట్ల) అక్టోబర్ 06 : జిల్లాలో ప్రజా ప్రయోజనాల కోసం చేపట్టిన కీలక ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ పెండింగ్ సమస్యలపై జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ సోమవారం సమగ్ర సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ కార్యాలయంలోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన ఈ సమావేశంలో రొంపేరు కుడి, ఎడమ కాలువల ఆధునికీకరణ, గుంటూరు కాలువ ఆధునికీకరణ, పట్టణాల్లో మలినజల శుద్ధి కేంద్రాల ఏర్పాటు, రిన్యూవబుల్ ఎనర్జీ మాన్యుఫాక్చరింగ్ జోన్, అలాగే జాతీయ రహదారుల పనులకు సంబంధించిన భూసేకరణ అంశాలపై ప్రధానంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అభివృద్ధి ప్రాజెక్టులు త్వరితగతిన పూర్తవాలంటే భూసేకరణ ప్రక్రియను నిర్దిష్ట గడావుకాలంలో వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో జిల్లాలోని మూడు రెవెన్యూ డివిజన్ల ఆర్డీవోలు గ్లోరియా, చంద్రశేఖర్, రామలక్ష్మి, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, నేషనల్ హైవే అధికారులు మరియు భూసేకరణ సూపరింటెండెంట్ శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

# శుద్ధ జలాలు సరఫరా చేసేలా అధికారులకు స్పష్టమైన ప్రణాళిక ఉండాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



రాయల్ జర్నలిజం (బాపట్ల) అక్టోబర్ 06 : గ్రామీణ ప్రాంతాల ప్రజలకు శుద్ధ జలాలు సరఫరా చేసేలా ఇంజినీరింగ్ అధికారులకు స్పష్టమైన ప్రణాళిక ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ అన్నారు. జల సంరక్షణ ప్రణాళికపై స్థానిక విస్తరణ శిక్షణ కేంద్రంలో నాలుగు జిల్లాల ఆర్డబ్ల్యూఎస్ ఇంజినీరింగ్ అధికారులకు ఏర్పాటు చేసిన మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ సోమవారం ప్రారంభించారు. ప్రారంభ సూచికగా జ్యోతిని వెలిగించి, గాంధీజీ అంబేద్కర్ చిత్రపటాలకు ఆయన పూలమాలలతో ఘనంగా నివాళు లర్పించారు. గ్రామాల అభివృద్ధి పనులు ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యమని కలెక్టర్ చెప్పారు. జల వనరుల సంరక్షణ, అభివృద్ధిలోనూ ప్రజల సహకారం ఉండాలన్నారు. గ్రామాల అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అధునాతన సాంకేతికత పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని ఇంజినీర్లకు ఆయన సూచించారు. గ్రామాలలో తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి సమగ్ర ప్రణాళిక రూపొందించాలన్నారు. జల వనరులకు ఆధారమైన ప్రాంతం, వాటిని ప్రజలకు వినియోగించేలా కృషి చేయాలన్నారు. గ్రామీణ నీటి సరఫరా వ్యవస్థను బలోపేతం చేయాలన్నారు. ఇంజినీర్లకు పునఃశ్చరణ తరగతులు నిర్వహించడం శు భ పరిణామం అన్నారు. ఇలాంటి శిక్షణలు వ్యక్తిత్వాన్ని మారుస్తాయని, విధుల పట్ల బాధ్యతను మరింత పెంచుతాయన్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా పనిచేయడం అద్భుతమైన అవకాశంగా ఆయన అభివర్ణించారు. తర్ఫీదు ద్వారా నవీకరణ అంశాలపై దృష్టి సారించాలన్నారు. ఇంజినీర్లు మరింత ఉత్సాహంగా పనిచేయాలన్నారు. ఇలాంటి శిక్షణల ద్వారా ఉద్యోగులు తాము చేసే పనిలో నిష్ణాతులవుతారన్నారు. 2015లో ఐఏఎస్ అధికారిగా ఎంపికైనప్పటికీ గత ఏడాది మస్సూరీలో ఒక నెల 28 రోజులు పాటు మూడోసారి శిక్షణను సమర్థంగా పూర్తి చేశామన్నారు. మీకు నిర్వహించే శిక్షణలు నూతన ఆలోచనలతో ఉత్సాహాన్ని నింపుతాయన్నారు. ఇదే శిక్షణా కేంద్రంలో ఐఏఎస్ అధికారిగా నేను శిక్షణ పొందానని వారిలో ఉత్సాహాన్ని నింపారు. ప్రభుత్వ విధులను ఇష్టంతో, సంతోషంగా నిర్వర్తించాలన్నారు. గ్రామాలలో సమర్థంగా తాగునీరు సరఫరా చేయడం ఎలా అనే ఆలోచనతోనే పనిచేయాలని ఆయన పలు సూచనలు చేశారు. జల జీవన్ మిషన్ పనులు పక్కాగా చేపట్టాలన్నారు. పరిశుభ్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. జల వనరుల సుస్థిరాభివృద్ధి, తాగునీరు నిరంతర సరఫరా లక్ష్యంతో అధికారులు పనిచేయాలని ఆర్డబ్ల్యూఎస్ చీఫ్ ఇంజినీర్ సత్యనారాయణ తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందిస్తే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. తద్వారా జీవన ప్రమాణాలు మెరుగుపడతాయన్నారు. జల సంరక్షణ ప్రణాళికలు గ్రామ స్థాయిలో రూపొందించుకోవాలని సూచించారు. జల జీవన్ మిషన్ పనులు 2028 సంవత్సరం వరకు పొడిగిస్తూ కేంద్రం అధికారికంగా అనుమతులు ఇచ్చిందన్నారు. భవిష్యత్తులో తాగునీటి సమస్యను అరికట్టడానికి ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలన్నారు. తద్వారా మంచి ఫలితాలు వస్తాయన్నారు. అన్ని గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని, స్వచ్ఛతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. జలజీవన్ మిషన్, స్వచ్ఛభారత్ కార్యక్రమాలను గ్రామాలలో విరివిగా చేపట్టాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత పర్యవేక్షణ ఇంజినీర్ రాఘవులు, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ అనంతరాజు, డిపిఓ ప్రభాకర్ రావు, విస్తరణ శిక్షణ కేంద్రం ప్రధానాచార్యులు డి వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.




# అమరావతి అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటుంది: కేంద్ర సహాయ మంత్రి రామదాస్ అథవాలే




విజయవాడ,: ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం అభివృద్ధి పథంలో నడుస్తుందని కేంద్ర సామాజిక, న్యాయ సాధికారత మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి శ్రీ రామదాస్ అథవాలే అన్నారు. ఈ రోజు విజయవాడలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజధాని అమరావతి అభివృద్ధికి కావాల్సిన అన్నివిధాల సహాయ సహకారాలను అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటుందని తెలిపారు. భారత దేశాన్ని 2047 నాటికి వికసిత భారత్ గా, అభివృద్ధి చెందిన భారతదేశంగా మార్చాలనే ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ దార్శికతను సాకారం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. 2047 నాటికి దేశ ఆర్థిక వ్యవస్థను %వి%30 ట్రిలియన్ డాలర్ల స్థాయికి చేర్చి, పేదరిక నిర్మూలనకు కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోందని వివరించారు. 2014లో నరేంద్ర మోదీ ప్రధానమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి, గత పదేళ్లలో దేశంలో 25 కోట్లమందికి పైగా మంది ప్రజలు పేదరికం నుంచి విముక్తి పొందినట్లు నీతి ఆయోగ్ గణాంకాలు వెల్లడిస్తున్నాయని ఆయన తెలిపారు. ప్రధానమంత్రి ప్రవేశపెట్టిన 'మేక్ ఇన్ ఇండియా', 'మేడ్ ఇన్ ఇండియా' కార్యక్రమాల ద్వారా భారత్‌లో భారత్ లో అంకుర సంస్థలు, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, యూనికార్న్ సంస్థలు వృద్ధి చెందుతూ ప్రజలకు ఉపాధి అవకాశలను కల్పిస్తూ నిరుద్యోగతను తగ్గించాయని ఆయన అన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న కేంద్ర ప్రాయోజిత పథకాలైన పీఎం జన్ ధాన్, పీఎం ముద్రా, పీఎం అవాస్ యోజన, ఉజ్జ్వల యోజన వంటి పథకాల ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రజలు ఈ పథకాలను సద్వినియోగం చేసుకుని వారి జీవన ప్రమాణాలు మెరుగుపరుచుకోవాలని కోరారు. అనంతరం మంగళగిరిలో నిర్వహించిన సంక్షేమ కార్యక్రమంలో పాల్గొని దీనదయాళ్ ఉపాధ్యాయ వికలాంగుల పునరావాస పథక కింద వినికిడి సమస్య ఉన్న వారికి యాంత్రాలను పంపిణీ చేశారు. వారితో సంభాషించి సమస్యలను తెలుసకున్నారు. వాటిని పరిష్కారించేదుకు కృషి చేస్తానని కేంద్ర సహాయ మంత్రి రామదాస్ అథవాలే అన్నారు.




# "కొమ్మారెడ్డి" వారి సేవాగుణం ఎంతో అభినందనీయం





ఏలూరు:.వారి తాత ముత్తాతల నుంచి వస్తున్న సేవ గుణాన్ని ఆదర్శంగా తీసుకుని సాటి మనుషులకు సాయం చేయటం కోసం, పోతునూరు గ్రామ అభివృద్ధి కోసం ఎల్లప్పుడు ముందు ఉండే నిగర్వి, మానవతా మూర్తి కొమ్మారెడ్డి రాంబాబు అని, వారి సేవలను స్ఫూర్తిగా తీసుకుని మరెంతో మంది ప్రముఖులు ప్రభుత్వం చేపట్టిన %ా%4 కార్యక్రమంలో భాగం అయ్యి సమాజ ప్రగతికి దోహదపడాలని కోరుతున్నాను అని , అదే విధంగా దెందులూరు మండలం లోని పోతునూరు గ్రామం ఎంతో ప్రాముఖ్యత సంతరించుకున్న గ్రామమని ఈ గ్రామం నుంచి పలువురు మంత్రులుగా ప్రజాప్రతినిధులుగా ఎన్నో కీలక బాధ్యతలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని,గత వైసిపి ప్రభుత్వం లో ఎన్ని వేధింపులు పెట్టినా కూడా వాటిని తట్టుకొని ఎదిరించి నిజాయితీ వైపు నిలబడిన స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి కూడా పోతునూరు గ్రామానికి చెందిన వారే అవడం ఎంతో గర్వకారణం అని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.దెందులూరు మండలం పోతునూరు గ్రామంలో కొమ్మారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కీ. శే. కొమ్మారెడ్డి సదాశివరావు జ్ఞాపకార్థం వారి కుమారుడు కొమ్మారెడ్డి రాంబాబు ఆర్థిక సహకారంతో రూ.50 లక్షల రూపాయలను వెచ్చించి పోతునూరు గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద నిర్మించిన అదనపు భవనం (మల్టీపర్పస్ హాల్) మరియు జిల్లా పరిషత్ హై స్కూల్ లోని సైకిల్ స్టాండ్, సహా నూతనంగా ఏర్పాటు చేసిన పలు మౌలిక సదుపాయాలను కార్యక్రమ విశిష్ట అతిథి, స్వచ్ఛంద కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి తో కలిసి దెందులూరు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్యక్రమా విశిష్ట అతిథి స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి మాట్లాడుతూ "పోతునూరు గ్రామ అభివృద్ధిలో కొమ్మారెడ్డి వారి ముద్ర ఎప్పుడూ ఉంటుంది అని ఏ అంశం ఉన్నా కూడా దానికి అండగా ఉంటామంటూ తమ తాత ముత్తాతల నుంచి కూడా పోతునూరు గ్రామానికి తమ కుమార్ రెడ్డి కుటుంబం అన్ని విధాల అండగా నిలుస్తుందని రాబోయే రోజుల్లో కూడా అన్ని అండగా ఉంటామని కొమ్మారెడ్డి పట్టాభి తెలిపారు. పోతునూరు లోని స్థానిక చెరువు ప్రక్షాళనకు అత్యాధునిక టెక్నాలజీని ఉపయోగించి స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో శుభ్రత కార్యక్రమం చేపడతామని తెలిపారు. తమకు పోతునూరు గ్రామం తో ఉన్న బంధం ఎప్పటికీ తగ్గిపోదు అని , అదే విధంగా తాము ఎంతగానో అభిమానించే ఎమ్మెల్యే దెందులూరు నియోజకవర్గం ఎమ్మెల్యే ని ,దెందులూరు నియోజకవర్గ అభివృద్ధిలో ఎంతో డైనమిక్ గా సహేతుకమైన కారణాలతో ఆవేశపడే తత్వం తనకు, చింతమనేనికి ఉందని, మంచి కోసం పోరాడే నైజం చింతమనేని సొంతమని స్వచ్ఛ్ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి తెలిపారు.అదేవిధంగా కొమ్మారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు కార్యక్రమ దాత కొమ్మారెడ్డి రాంబాబు మాట్లాడుతూ సొంత గ్రామానికి సాయం చేయటం పెద్ద గొప్పగా తాము భావించటం లేదనీ, ఒకప్పుడు పోతునూరు గ్రామ సెంటర్ లో పశువుల ఆసుపత్రి ఉండేది కానీ మనుషుల ఆసుపత్రి ఉండేది కాదు అని, ఆ సందర్భంలో సైతం తమ కుటుంబ సభ్యులు చొరవ చూపించి అధికారులను ఒప్పించి పోతునూరులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంజూరు చేసి ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా పోతునూరు జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థుల్లో క్రీడలను ప్రోత్సహించే విధంగా స్కూల్ గ్రౌండ్లో షటిల్ కోర్టులు వంటివి డెవలప్ చేసి విద్యార్థుల్లోని క్రీడాలను ప్రోత్సహిస్తామని, తాము ఈఊరి నుంచి వెళ్ళి 50 ఏళ్లు అయినా కూడా మా సొంత వూరు ఇదే అని తెలిపారు.దెందులూరు ఎమ్మెల్యే మాట్లాడుతూ పోతునూరు గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నూతనంగా నిర్మించిన అదనపు భవనం ద్వారా ఆసుపత్రిలో అదనపు బెడ్స్ వచ్చే అవకాశం ఉందని ఇది స్థానిక గ్రామ ప్రజల వైద్య సేవలకు ఎంతో దోహదపడుతుందని తెలిపారు. అదేవిధంగా భవన నిర్మాణానికి ఆర్థిక సహకారం అందించిన దాత కుమార్ రెడ్డి రాంబాబు ఒక్క పోతునూరు గ్రామానికి సేవలు అందించడం కాకుండా ఎక్కడ ఎవరికి కష్టం ఉన్నా కూడా ప్రజలకు తమ చారిటబుల్ ట్రస్టు ద్వారా సేవలందిస్తూ అండగా నిలుస్తుంటారని వారి సేవా తత్వం ఎంతో అభినందనీయమని తెలిపారు.గత వైసిపి ప్రభుత్వ సమయంలో పోలవరం నియోజకవర్గంలో రెండుసార్లు వరదలు వచ్చి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న సమయంలో పోలవరం నియోజకవర్గంలోని ప్రజలకు సైతం పాలు కూరగాయలు వంటి నిత్యవసర సరుకులు అందించడానికి తమ అభ్యర్థన మేరకు పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందించి అక్కడి ప్రజలకు సైతం అండగా నిలిచిన వ్యక్తి కొమ్మారెడ్డి రాంబాబు అని తెలిపారు. అదేవిధంగా రాజకీయాల్లో ఎంపీ స్థాయి అర్హత కలిగిన వ్యక్తి కొమ్మారెడ్డి రాంబాబు ని అన్నారు. అదేవిధంగా పోతునూరులోని జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రాంగణంలో సంక్రాంతి లోపే షటిల్ కోర్టు నిర్మాణం జరిగేలాగా చర్యలు చేపడతామని మరోవైపు పోతునూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 12 అదనపు బెడ్స్ తో వైద్య సేవలు కొనసాగేలా చర్యలు చేపడతామని తెలిపారు.పోతునూరు గ్రామంలో పుట్టి ఎంతోమంది ఉన్నత స్థాయికి ఎదిగారని పోతునూరు గ్రామం ఎంతో ప్రాధాన్యత కలిగిన గ్రామమని అటువంటి గ్రామ సాంప్రదాయాన్ని విలువలను కొనసాగించాల్సిన బాధ్యత గ్రామస్తులపై ఉందని తెలిపారు. పోతునూరు ఉంద్రాజవరం రోడ్డు అద్వానంగా ఉందని, అందుకు కలెక్టర్ తో మాట్లాడి కోటి యాభై లక్షలు రూపాయలతో రోడ్డు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.. ఏలూరు నుంచి మొదలుపెట్టి మల్కాపురం కొవ్వలి వరకు తన హయాంలో రోడ్డు నిర్మాణం చేయడం జరిగిందని అదేవిధంగా పోతునూరుకు రోడ్డు అండ్ సంధానంతో పాటు ఇతర అభివృద్ధి కార్యక్రమాలను సైతం చేపడుతూ గ్రామ అభివృద్ధికి తాను సైతం అన్ని విధాల అండగా ఉంటున్నామని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో దాత కొమ్మారెడ్డి రాంబాబు ని, వారి కుటుంబ సభ్యులను,స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి ని, దెందులూరు ఎమ్మెల్యే, స్థానిక కూటమి నాయకులు, గ్రామస్తులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, పలు కార్పొరేషన్ లో డైరెక్టర్లు అధికారులు, సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# అంతర్గత డ్రైనేజీల అభివృద్ధిపై దృష్టి పెట్టండి: గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

గుడివాడ అక్టోబర్ 06:గుడివాడ పట్టణ పరిధిలోని అంతర్గత డ్రైనేజీల సమస్యల పరిష్కారంపై అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసమే క్రమం తప్పకుండా అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నా మన్నారు.గుడివాడ ప్రజావేదిక కార్యాలయంలో మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే రాము సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ శివారు కాలనీలైన ధనియాలపేట కాలనీ, వాంబే కాలనీ, న్యూ ఇందిరానగర్ కాలనీల్లో రూ.10 కోట్లతో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని అధికారులు ఎమ్మెల్యే రాముకు వివరించారు. గుడివాడ సత్యనారాయణపురంలో నెలకొన్న డ్రైనేజీ సమస్యల పరిష్కారంపై అధికారులతో ఎమ్మెల్యే రాము చర్చించారు. గుడివాడ పట్టణంలోని అంతర్గత డ్రైనేజీల అభివృద్ధిపై

# ఏపీ ప్రజలకు బంపరాఫర్.. ఆ విద్యుత్ బిల్లులు చెల్లిస్తే రాయితీ ఇస్తారు, త్వరపడండి

అమరావతి :ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యుత్తు వినియోగదారులకు బంపరాఫర్ ప్రకటించింది. స్వచ్ఛంద అదనపు లోడ్ వెల్లడి పథకాన్ని డిసెంబరు వరకు పొడిగించింది. దీని కింద అదనపు లోడ్‌ను క్రమబద్ధీకరించుకుంటే, డెవలప్‌మెంట్ ఛార్జీల్లో 50 శాతం రాయితీ లభిస్తుంది. తనిఖీలో పట్టుబడితే పూర్తి మొత్తం చెల్లించాల్సి ఉంటుంది. డిస్కమ్‌లపై భారం తగ్గించి, సరఫరా అంతరాయాలు నివారించేందుకు ఈ పథకం కీలకం. ఇప్పటికే రూ. 5.66 కోట్ల ఆదాయం వచ్చింది. %ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యుత్తు వినియోగదారులకు బంపరాఫర్ ప్రకటించింది. స్వచ్ఛంద అదనపు లోడ్ వెల్లడి పథకాన్ని అమలు చేయగా.. చెల్లించాల్సిన మొత్తంలో రాయితీ ఇస్తుండటంతో చాలామంది ఈ పథకాన్ని ఎక్కువగా ఉపయోగించుకుంటున్నారు. ఈ పథకాన్ని విద్యుత్తు శాఖ ఈ ఏడాది చివరి వరకు పొడిగించింది. ఈ పొడిగింపు ద్వారా అదనపు ఆదాయం వస్తుందని అధికారులు భావిస్తున్నారు. ఇళ్లల్లో విద్యుత్తు ఉపకరణాలు పెరగడం వల్ల డిస్కమ్‌లపై భారం పడుతోంది. దీనివల్ల సరఫరాలో అంతరాయాలు వస్తున్నాయి. ఈ సమస్యలను తగ్గించడానికి ఈ పథకం చాలా ముఖ్యం అంటున్నారు. ఈ పథకం మొదట జూన్ వరకు మాత్రమే అందుబాటులో ఉంది. ఆ తర్వాత దశలవారీగా డిసెంబరు వరకు పొడిగించారు. ఈ పొడిగింపు వల్ల విద్యుత్తు శాఖకు మరింత ఆదాయం వస్తుందని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం ఇళ్లల్లో విద్యుత్తు ఉపకరణాల సంఖ్య చాలా పెరిగింది. కనెక్షన్ తీసుకున్నప్పుడు చెప్పిన దానికంటే ఎక్కువ విద్యుత్తు వాడుతున్నారు. దీనివల్ల డిస్కమ్‌లపై భారం పెరుగుతోంది. సరఫరాలో తరచుగా అంతరాయాలు వస్తున్నాయి. ఈ సమస్యలను పరిష్కరించడానికి ఈ పథకం చాలా ముఖ్యం. విద్యుత్తు నియంత్రణ మండలి ఈ స్వచ్ఛంద వెల్లడి పథకానికి ఆమోదం తెలిపింది. దీని కింద అదనపు లోడ్‌ను క్రమబద్ధీకరించుకుంటే, చెల్లించాల్సిన డెవలప్‌మెంట్ ఛార్జీల్లో రాయితీ లభిస్తుంది.ఎన్టీఆర్ జిల్లా సర్కిల్ పరిధిలోని విద్యుత్తు గృహ వినియోగదారులు తమ అదనపు లోడ్‌ను క్రమబద్ధీకరించుకునే పథకాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఇప్పటివరకు 25,828 మంది ఈ పథకం ద్వారా లబ్ధి పొందారు. దీనివల్ల విద్యుత్తు శాఖకు డెవలప్‌మెంట్ ఛార్జీల రూపంలో రూ. 5.66 కోట్ల ఆదాయం వచ్చింది. మొత్తం 45,902 కిలోవాట్ల అదనపు లోడ్‌ను క్రమబద్ధీకరించారు. ఇంకా చాలా మంది ఈ అవకాశాన్ని ఉపయోగించుకోలేదు. అందుకే అధికారులు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించడానికి సిద్ధమవుతున్నారు.ఈ పథకం కింద, వినియోగదారులు తాము వాడుకుంటున్న అదనపు లోడ్ వివరాలను స్వచ్ఛందంగా విద్యుత్తు శాఖకు తెలియజేశారు. అదనపు కిలోవాట్‌కు రూ. 2,000 డెవలప్‌మెంట్ ఛార్జీలు, రూ. 200 డిపాజిట్ కలిపి మొత్తం రూ. 2,200 చెల్లించాలి. అయితే 50 శాతం రాయితీతో డెవలప్‌మెంట్ ఛార్జీల్లో సగం మాత్రమే చెల్లించే వెసులుబాటు ఉంది. దీంతో కిలోవాట్‌కు రూ. 1,200 చెల్లిస్తున్నారు. ఈ పథకం విజయవాడ నగరం, రూరల్, గుణదల, నూజివీడు డివిజన్లలోని వినియోగదారులకు అందుబాటులో ఉంది. ఒకవేళ తనిఖీ సిబ్బంది అదనపు లోడ్‌ను గుర్తించి కేసు నమోదు చేస్తే మాత్రం వినియోగదారులు పూర్తి మొత్తం కిలోవాట్‌కు రూ. 2,200 చెల్లించాల్సి ఉంటుంది. అందుకే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రాయితీని పొందాలని అధికారులు కోరుతున్నారు

## ఎట్టకేలకు ట్రాఫిక్ కష్టాలకు చెక్.. కొత్త రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి అందుబాటులోకి!




అమరావతి :పలాస ప్రజల ట్రాఫిక్ కష్టాలు తీరనున్నాయి! వచ్చే ఉగాదికి రైల్వే ఫ్లైఓవర్, కొత్త రైతు బజార్ అందుబాటులోకి రానున్నాయి. కేంద్ర, రాష్ట్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు, అచ్చెన్నాయుడు పనులను పరిశీలించి, వేగవంతం చేయాలని ఆదేశించారు. గత ప్రభుత్వం అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిందని, నిధులు దారి మళ్లించిందని విమర్శించారు. మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రోడ్ల పనుల్లో జాప్యంపై ఫిర్యాదులు అందగా, వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు ఎట్టకేలకు ప్రజల ట్రాఫిక్ కష్టాలు తీరనున్నాయి.. వచ్చే ఏడాది ఉగాది పండుగకు శ్రీకాకుళం జిల్లా పలాస రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి అందబాటులోకి రానుంది. కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పలాసలో పర్యటించారు. కాశీబుగ్గలో నిర్మాణంలో ఉన్న రైల్వే ఫ్లైఓవర్, కొత్తగా ఏర్పాటు చేయనున్న రైతు బజారు పనులను వారు పరిశీలించారు. రైల్వే బ్రిడ్జి పనులు వేగంగా జరుగుతున్నాయి. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా షాపుల్ని తొలగించే బాధ్యతను అధికారులు తీసుకున్నారు. ఈ రెండు ప్రాజెక్టులను (రైల్వే బ్రిడ్జి, రైతు బజార్) ఉగాది నాటికి ప్రారంభిస్తామని ప్రకటించారు. పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌ను ఆదేశించారు. రైతులకు షాపులు ఏర్పాటు చేస్తామన్నారు. కాశీబుగ్గలోని ఎంపీయూపీ స్కూల్ ఆవరణలో రైతు బజారును ఏర్పాటు చేస్తున్నారు. ఈ రైతు బజారు నిర్మాణానికి అవసరమైన నిధులు సిద్ధంగా ఉన్నాయి. రైతులు తమ పంటలను ఇక్కడే నేరుగా అమ్ముకోవచ్చు. ఎమ్మెల్యే గౌతు శిరీష ఆధ్వర్యంలో రైతులకు షాపుల్ని ఏర్పాటు చేసి అందజేస్తారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తుందని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు.ఇటు ఉద్దండపాలెం, పాలతలగాం గ్రామాలలో రూ.2 కోట్ల నాబార్డ్-రిడ్ఫ్ నిధులతో తారు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. బోరుభద్రలో రూ.67 లక్షలతో నిర్మించిన పాఠశాల అదనపు భవనాలను కూడా ప్రారంభించారు. గత ప్రభుత్వ పాలనలో అభివృద్ధి కుంటుపడిందని విమర్శించారుమంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు . మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తోందని తెలిపారు. రహదారి పనుల్లో జాప్యంపై గ్రామస్థులు ఫిర్యాదు చేయగా, పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని రహదారులపై గత ప్రభుత్వం కనీసం తట్టెడు మట్టి కూడా వేయలేదన్నారు. కేంద్రం ఇచ్చిన ఆర్థిక సంఘ నిధులను కూడా దారి మళ్లించారని ఆరోపించారు. దీనివల్ల గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించక అభివృద్ధి కుంటుపడిందన్నారు. గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.ఈ పర్యటనలో మంత్రి అచ్చెన్నాయుడు గ్రామాల్లో రోడ్డు విస్తరణ పనులను పరిశీలించారు. రహదారి పనుల్లో జాప్యం వల్ల కాలువల్లో దోమలు పెరిగి ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్థులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దీనికి వెంటనే స్పందించిన మంత్రి అచ్చెన్నాయుడు, పనులు వేగవంతం చేయాలని కంట్రాక్టర్‌ను ఆదేశించారు. పనులను పర్యవేక్షించాలని ఆర్డీఓ కృష్ణమూర్తిని కూడా ఆదేశించారు. మందస మండలం సవర టుబ్బూరులో వృద్ధ దంపతులు సవర బుద్ధయ్య, రూపమ్మలు గోడ కూలి చనిపోయారు. వారి కుటుంబానికి ప్రభుత్వం రూ.8 లక్షల నష్టపరిహారం ఇచ్చింది. ఆదివారం కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే గౌతు శిరీష ఈ చెక్కును అందజేశారు. మృతుల కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామన్నారు.

## డ్వాక్రా మహిళలకు పండగే.. రూ.లక్షకు రూ.35వేలు, రూ.2 లక్షలకు రూ.75వేలు రాయితీ



అమరావతి :ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డ్వాక్రా మహిళల ఆర్థిక సాధికారతకు అనేక పథకాలు అమలు చేస్తోంది. కేంద్రంతో కలిసి రాయితీపై రుణాలు అందిస్తూ, వారిని వ్యాపారవేత్తలుగా మార్చేందుకు కృషి చేస్తోంది. పశు పోషణ, బేకరీ, వ్యవసాయ పరికరాల వంటి జీవనోపాధి యూనిట్లకు భారీ రాయితీలు అందిస్తున్నారు. లక్షల రూపాయల విలువైన యూనిట్లకు వేల రూపాయల రాయితీలు లభిస్తాయి. త్వరలో స్త్రీనిధి, ఎన్టీఆర్ విద్యాలక్ష్మి వంటి పథకాలు కూడా ప్రారంభం కానున్నాయి.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డ్వాక్రా మహిళల కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తోంది. కేంద్రంతో కలిసి డ్వాక్రా మహిళలకు ఆర్థిక భరోసా ఇవ్వడానికి, వారిని వ్యాపారవేత్తలుగా మార్చడానికి రాయితీపై రుణాలు అందజేస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో జీవనోపాధి యూనిట్లు పెట్టడానికి వెలుగు, పశుసంవర్ధక శాఖలు కలిసి లబ్ధిదారులను గుర్తిస్తున్నాయి. బ్యాంకు లింకేజీ ఆధారంగా పిఎంఇజిపి, పిఎంఎఫ్ఎంఇ, స్త్రీనిధి వంటి రుణాలు అందించడానికి ప్రణాళికలు సిద్ధం చేశాయి.ఈ పథకం కింద, స్వయం సహాయక సంఘాల సభ్యులతో (డ్వాక్రా సంఘాల మహిళలతో) గ్రామాల్లో సభలు పెడుతున్నారు. ఆవులు, గేదెలు, మేకలు, గొర్రెలు, కోళ్లు వంటి యూనిట్లను ఏర్పాటు చేయడానికి లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నారు. గుర్తించిన లబ్ధిదారులకు వారు కోరుకున్న యూనిట్లను అందించడానికి అధికారులు ప్రయత్నిస్తున్నారు. జీవనోపాధి కోసం ప్రభుత్వం ఇచ్చే రుణాలపై రాయితీలు కూడా ఇస్తున్నారు. రూ.లక్ష విలువైన యూనిట్‌కు రూ.35 వేలు రాయితీగా వస్తుంది. మిగిలిన రూ.65 వేలు బ్యాంకు రుణం ఇస్తుంది. రెండు ఆవులు, రెండు గేదెలు, గొర్రెలు, మేకలు, షెడ్డు వంటి యూనిట్లకు మొత్తం రూ.రెండు లక్షలు ఖర్చవుతుంది. ఈ యూనిట్‌కు రూ.75 వేల రాయితీ వస్తుంది. బ్యాంకు రూ.లక్షా 25 వేల రుణం అందిస్తుంది. బేకరీలు, పేపర్ ప్లేట్లు, వ్యవసాయ పరికరాలకు కూడా రాయితీ ఇస్తారు. బేకరీల ఏర్పాటుకు, పేపర్ ప్లేట్ల తయారీకి రూ.2 లక్షల నుంచి ఐదు లక్షల వరకు ఖర్చవుతుంది. వ్యవసాయ పరికరాలైన వరికోత యంత్రం, రోటావేటర్‌కు రూ.ఐదు లక్షల నుంచి రూ.పది లక్షల రూపాయల వరకు ఉంటాయి. ఈ యూనిట్లకు రూ.లక్షా 35 వేలు రాయితీ అందజేస్తారు. గ్రామీణ ప్రాంతాల్లోని స్వయం సహాయక సంఘాల మహిళలను బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి, ఇతర రుణాలను వారు సరిగ్గా ఉపయోగించుకునేలా చూస్తోంది. రాయితీలు అందిస్తూ, ఆసక్తి ఉన్న మహిళలకు యూనిట్లు పొందేలా సహాయం చేస్తోంది. డ్వాక్రా మహిళలు ఆర్థికంగా స్థిరపడేలా త్వరలోనే స్త్రీ నిధి, ఎన్టీఆర్ విద్యాలక్ష్మి, ఎన్టీఆర్ కల్యాణలక్ష్మి పథకాలు కూడా ప్రారంభించేందుకు సిద్ధమ వుతోంది.

## బైక్, కారుపై పెండింగ్ చలానాలు ఉన్నాయా.. వెంటనే ఇలా చేయండి.. లేకపోతే లైసెన్స్ క్యాన్సిల్, బండి సీజ్



అమరావతి : ఏపీలో వాహనదారులకు కేంద్ర రవాణా శాఖ కొత్త ముసాయిదాను విడుదల చేసింది. దీని ప్రకారం, ఐదు కంటే ఎక్కువ ట్రాఫిక్ చలాన్లు ఉన్నవారి డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేసి, వాహనాలను సీజ్ చేస్తారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించి, ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా ఈ కఠిన నిర్ణయం తీసుకున్నారు. 45 రోజుల్లోగా చలాన్లు చెల్లించకపోతే వాహన లావాదేవీలు నిలిచిపోతాయి. పెండింగ్ చలానాలు వెంటనే క్లియర్ చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.ఏపీలో వాహనదారులకు బిగ్ అలర్ట్.. కేంద్ర రవాణా శాఖ ఒక కొత్త ముసాయిదాను విడుదల చేసింది. దీని ప్రకారం ఐదు కంటే ఎక్కువ ట్రాఫిక్ చలాన్లు ఉంటే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు అవుతుంది. అలాగే వాహనాన్ని ట్రాఫిక్ పోలీసులు స్వాధీనం చేసుకుంటారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి, ట్రాఫిక్ నిబంధనలను అందరూ పాటించేలా చేయడానికి ఈ కఠిన నిర్ణయం తీసుకున్నారు. ఈ ముసాయిదా అమలులోకి వస్తే ఐదు కంటే ఎక్కువ చలాన్లు ఉన్నవారి డ్రైవింగ్ లైసెన్స్ రద్దు, వాహనాలు సీజ్ చేయక తప్పదు. ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని జిల్లాల్లో ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఈ కొత్త నిబంధనలు అమలు చేస్తే, ప్రజలు ట్రాఫిక్ నియమాలను మరింత కచ్చితంగా పాటిస్తారని అధికారులు భావిస్తున్నారు. అలాగే పెండింగ్ చలానాలను ఎప్పటికప్పుడు చెల్లించడం మంచిదంటున్నారు. వాస్తవానికి ట్రాఫిక్ పోలీసులు పెండింగ్‌లో ఉన్న చలానాలను వసూలు చేయడానికి ప్రత్యేక డ్రైవ్‌లు చేస్తున్నారు. కానీ వాహనదారులు వాటిని పట్టించుకోవడం లేదు. ట్రాఫిక్ పోలీసులు వాహనాలను తనిఖీ చేసినప్పుడు, స్పెషల్ డ్రైవ్ చేసినప్పుడు మాత్రమే ఈ పెండింగ్ చలానాలు బయటపడుతున్నాయి. కొన్ని వాహనాలకు ఐదు, ఆరు చలానాలు కూడా ఉంటున్నాయి. గతంలో 90 రోజులు ఉన్న చలానా చెల్లింపు గడువును ఇప్పుడు 45 రోజులకు తగ్గించారు. ఈ గడువులోగా చలానాలు చెల్లించకపోతే, రవాణా శాఖ వాహనంపై ఎలాంటి లావాదేవీలను అనుమతి ంచదు. దీనివల్ల వాహనం అమ్మడం, లైసెన్స్ రెన్యువల్ వంటివి కుదరవు. లైసెన్సులో చిరునామా మార్పు, పేరు మార్పు, రెన్యువల్ వంటివి కూడా చేయలేరు.రాష్ట్రవ్యాప్తంగా భారీగా పెండింగ్ ట్రాఫిక్ చలానాలు ఉన్నాయి. వీటిని వెంటనే క్లియర్ చేసుకోవాలని ట్రాఫిక్ పోలీసులు పదే, పదే హెచ్చరిస్తున్నారు.. స్పెషల్ డ్రైవ్స్ నిర్వహిస్తున్నారు. అయినా సరే కొందరు వాహనదారులు మాత్రం పద్దతి మార్చుకోవడం లేదు. దీంతో పెండింగ్ చలానాలు అలా పేరుకుపోయాయి. వీటికి తోడు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘనలపై తాజాగా మరికొన్ని చలానాలు కూడా అదనంగా చేరుతున్నాయి. దీంతో వాహనదారులు పెండింగ్ చలానాలను క్లియర్ చేయడం లేదు. ఈ క్రమంలో కేంద్రం తీసుకొస్తున్న ఈ కొత్త ముసాయిదాతో ఇలాంటివాటికి చెక్ పెట్టొచ్చు. వాహనదారులు కూడా ఎప్పటికప్పుడు చలానాలను క్లియర్ చేసుకుంటారని అధికారులు భావిస్తున్నారు.

## ఏపీకి కేంద్రం నుంచి శుభవార్త, క్షిపణుల తయారీ యూనిట్ ఏర్పాటు, ఆ జిల్లాకు మహర్దశ

అమరావతి :ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం భారీ తీపికబురు అందించింది. ప్రకాశం జిల్లా దొనకొండలో రూ.1,200 కోట్లతో భారత్ డైనమిక్స్ లిమిటెడ్ ) కొత్త యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది. ఇది మిసైళ్లు, సమీకృత ఆయుధ వ్యవస్థలు, ప్రొపెల్లెంట్‌లను తయారు చేస్తుంది. దీనివల్ల వేల మందికి ఉద్యోగాలు లభిస్తాయి. శ్రీసత్యసాయి జిల్లాలో రూ.2,400 కోట్లతో మరో రక్షణ యూనిట్ కూడా రానుంది. ఈ ప్రాజెక్టులతో రక్షణ పరికరాల తయారీలో రాష్ట్రానికి ప్రపంచవ్యాప్తంగా మంచి పేరు వస్తుంది.%ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం తీపికబురు చెప్పింది.. రాష్ట్రానికి కేంద్ర రక్షణ రంగానికి చెందిన మరో ప్రతిష్ఠాత్మక సంస్థ రాబోతోంది. భారత్ డైనమిక్స్ లిమిటెడ్ రూ.1,200 కోట్లతో కొత్త క్షిపణులద యూనిట్‌ను ఏర్పాటు చేస్తోంది. ఇది సమీకృత ఆయుధ వ్యవస్థలు, ప్రొపెల్లెంట్‌లను తయారు చేస్తుంది. ప్రకాశం జిల్లా దొనకొండ దగ్గర ఈ యూనిట్ వస్తుంది. దీనివల్ల 600 మందికి నేరుగా, 1,000 మందికి పరోక్షంగా ఉద్యోగాలు దొరుకుతాయి. భారత సైన్యానికి అవసరమైన మిసైళ్లు, ఇతర ఆయుధాలను ఇక్కడ తయారు చేస్తారు. ఈ యూనిట్ కోసం బీడీఎల్ రాష్ట్ర ప్రభుత్వానికి 1,400 ఎకరాలు కావాలని అడిగింది. సంస్థ అధికారులు ఇప్పటికే దొనకొండ దగ్గర భూములను చూశారు. బీడీఎల్, డీఆర్‌డీవో సహకారంతో మిసైళ్లు, ఇతర ఆయుధాలను తయారు చేస్తుంది. దీనికి సంబంధించిన పూర్తి డీపీఆర్‌ను బీడీఎల్ ప్రభుత్వానికి ఇచ్చింది.ఇప్పటికే భారత్ ఫోర్జ్ అనుబంధ సంస్థ కల్యాణి స్ట్రాటజీస్ సిస్టమ్స్ లిమిటెడ్ కూడా ఒక యూనిట్‌ను ఏర్పాటు చేయబోతోంది. శ్రీసత్యసాయి జిల్లా మడకశిరలో రూ.2,400 కోట్లతో ప్లాన్ చేశారు. ఈ యూనిట్‌లో అత్యాధునిక రక్షణ పరికరాలను తయారు చేస్తారు. ఈ రెండు యూనిట్ల వల్ల రక్షణ పరికరాల తయారీ, పరిశోధనలలో రాష్ట్రానికి ప్రపంచవ్యాప్తంగా మంచి పేరు వస్తుందని అధికారులు చెబుతున్నారు. భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (%దీణూ%) సెన్సర్లు, కమ్యూనికేషన్, క్షిపణులు, తుపాకుల వంటి ఆయుధ వ్యవస్థలను సమన్వయం చేస్తుంది. నిర్దేశిత లక్ష్యాలను ఛేదించే ఇంటిగ్రేటెడ్ వ్యవస్థను తయారు చేస్తారు. అంతరిక్ష ప్రయోగాలు, సైన్యం కోసం వెయ్యి టన్నుల పేలోడ్ మోసే రాకెట్ మోటార్లను కూడా ఉత్పత్తి చేస్తుంది. 2026 మార్చి నాటికి అనుమతులు వస్తాయి. 2028 మార్చికి నిర్మాణం పూర్తవుతుంది. 2028 సెప్టెంబరు నాటికి ఉత్పత్తులు అందుబాటులోకి వస్తాయి.

## అరకు టూర్ వెళ్లేవారికి ఓజీ బస్సు.. రూ.2,500తో ప్యాకేజీ!



విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్ పర్యాటకాభివృద్ధి సంస్థ, ఓజీ డ్రీమ్‌లైనర్ సంస్థ కలిసి విలాసవంతమైన కారవాన్ బస్సులను త్వరలో ప్రవేశపెడుతున్నాయి. విశాఖపట్నం నుండి అరకు, లంబసింగి వంటి పర్యాటక ప్రాంతాలకు ఇవి అద్భుతమైన అనుభూతిని ఇస్తాయి. ఏసీ పడక గదులు, వంటగది, టీవీ, వైఫై వంటి సౌకర్యాలతో రెండు కుటుంబాలు సౌకర్యవంతంగా ప్రయాణించవచ్చు. ఒక్కో వ్యక్తికి రూ.2,500తో రాత్రి బసతో కూడిన ప్యాకేజీలు త్వరలో అందుబాటులోకి రానున్నాయి.ఆంధ్రప్రదేశ్ పర్యాటకాభివృద్ధి సంస్థ, ఓజీ డ్రీమ్‌లైనర్ సంస్థ కలిసి కారవాన్ బస్సులను త్వరలో అందుబాటులోకి తెస్తున్నాయి. ఈ బస్సులు నగర ప్రజలకు అద్భుతమైన పర్యాటక అనుభూతిని ఇస్తాయి. వీటిలో విలాసవంతమైన సౌకర్యాలు ఉంటాయి. పర్యాటక శాఖతో ఒప్పందం తర్వాత నిర్వాహకులు ప్యాకేజీలు ప్రకటిస్తారు. ఈ ఓజీ కారవాన్ బస్సులు స్టార్ హోటళ్లలా ఉంటాయి.. వీటిలో ఏసీ పడక గదులు, విశాలమైన హాళ్లు, వంటగది, మరుగుదొడ్డి వంటి అన్ని సౌకర్యాలు ఉన్నాయి. ప్రయాణికులు ఎంతో సౌకర్యంగా ప్రయాణించవచ్చు. విశాఖపట్నం నుంచి అరకు, పాడేరు, వంజంగి, లంబసింగి, అరసవల్లి, శ్రీకాకుళం, సీతంపేట, అన్నవరం, రాజమహేంద్రవరం, కాకినాడ వంటి అనేక పర్యాటక ప్రాంతాలను ఈ కారవాన్ బస్సులలో సందర్శించవచ్చు.ఈ ఓజీ కారవాన్‌లను విశాఖలో పర్యాటకులను ఆకర్షించడానికి అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ ఓజీ కారవాన్‌లో రెండు కుటుంబాలు ప్రయాణించొచ్చు. అందుకు అవసరమైన వసతులు ఈ కారవాన్‌లలో అందుబాటులో ఉన్నాయి. ఈ ఓజీ బస్సులో కూర్చోవడానికి సోఫాలు, పడకలు, మ్యూజిక్ సిస్టం, వినోదం కోసం రెండు టీవీలు, వైఫై, నచ్చిన ఆహారం వండుకోవడానికి వంటగది కూడా ఉంటుంది. ఒక్కో వ్యక్తి రూ.2,500 చెల్లిస్తే ఈ ఓజీ బస్సులో.. రాత్రి బసతో పాటు రోజంతా ప్రయాణించొచ్చు. పర్యాటకశాఖతో జరిగే ఒప్పందం మేరకు ఈ ధర ఆధారపడి ఉంటుందని చెబుతున్నారు.ఎవరైనా పర్యాటక ప్రదేశాల సందర్శించాలనుకుంటే ఈ కారవాన్ బస్సులు చాలా సౌకర్యంగా ఉంటాయి. కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధుమిత్రులతో కలిసి జాలీ ట్రిప్ వేయొచ్చు. ఈ ఓజీ బస్సులో ఒకేసారి 10 నుంచి 15 మంది వెళ్లిరావొచ్చని చెబుతున్నారు. ఈ ప్యాకేజీలో ఉదయం టిఫిన్ నుంచి రాత్రి భోజనం వరకు సమకూరుస్తారు. అంతేకాదు ఒకవేళ ఎవరికైనా ప్రత్యేకంగా వంటకాలు కావాలంటే ముందుగా చెబితే చేయిస్తాము అంటున్నారు. ఈ ఓజీ కారవాన్‌లో పైలట్‌తో పాటుగా వచ్చిన వారికి పర్యాటక ప్రాంతాల గురించి వివరించేందుకు గైడ్ కూడా అందుబాటులో ఉంటారు.త్వరలోనే ఈ ఓజీ కారవాన్ ప్యాకేజీలు అందుబాటులోకి తెస్తామని చెబుతున్నారు నిర్వాహకులు. ఒకవేళ ఎవరికైనా ఆసక్తి ఉంటే.. www.ojicaravans.com, 94400 30707 నంబరులో సంప్రదించాలని సూచిస్తున్నా రు. విశాఖపట్నం నుంచి కారవాన్ టూరిజానికి నిబంధనలు రూపొందిస్తున్నా మని చెబుతున్నారు. ఈ కారవాన్ టూరిజం ప్యాకేజీ ధరలపై త్వరలో క్లారిటీ వస్తుందని.. ఏ ప్రాంతానికి వెళితే, ఎంత ధర చెల్లించాలో నిర్ణయించాలనేది చర్చిస్తున్నామంటున్నారు. ఈ ప్రక్రియ త్వరలోనే పూర్తవుతుందని చెబుతున్నారు. విశాఖపట్నం మాత్రమే కాదు మరికొన్ని పర్యాటక ప్రాంతాల్లో కూడా ఈ కారవాన్ టూరిజం అందుబాటులోకి రానుంది. త్వరలోనే దీనిపై పూర్తిస్థాయిలో క్లారిటీ రానుంది.

# రుచికి కేరాఫ్ అడ్రస్.. ఈ 'వంట మాస్టర్ల' విలేజ్ గురించి తెలుసా..?

జగిత్యాల : జిల్లా తిమ్మాపూర్ గ్రామం వంటల ఖ్యాతితో ప్రత్యేక గుర్తింపు పొందింది. ఈ గ్రామంలో 25 మందికి పైగా పాకశాస్త్ర నిపుణులున్నారు. 60 ఏళ్ల క్రితం రాజేశుని నారాయణతో మొదలైన ఈ వంటల ప్రయాణం.. ఇప్పుడు చుట్టుపక్కల జిల్లాలతో పాటు మహారాష్ట్రకు విస్తరించింది. మాజీ సీఎం కేసీఆర్ కార్యక్రమాలకు సైతం వంటలు చేసిన వీరు.. దాదాపు వంద మందికి ఉపాధినిస్తున్నారు. సాధారణంగా ఏ శుభకార్యానికైనా, ఇతర కార్యక్రమాలకు భోజనాలు వండేవారు గ్రామానికి ఒకరిద్దరు మాత్రమే ఉంటారు. కానీ గ్రామంలో మాత్రం ఏకంగా పాతిక మందికి పైగా వంట మాస్టర్లు ఉన్నారు. గ్రామ జనాభా సుమారు 2,200 కాగా.. వీరితో పాటు సమీపంలోని తండాలో కూడా నలుగురు నిపుణులున్నారు. చుట్టుపక్కల ప్రాంతాల్లో ఏ కార్యక్రమం జరిగినా, రుచికరమైన వంటల కోసం ఈ ఊరి వంట మనుషులదే మొదటి ఎంపికగా ఉంటోంది. అదే జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం తిమ్మాపూర్ గ్రామం. తిమ్మాపూర్ వంటల ఖ్యాతి సుమారు 60 ఏళ్ల క్రితం మొదలైంది. గ్రామానికి చెందిన రాజేశుని నారాయణ అప్పట్లో ఒక దొర దగ్గర వంటలు చేసేవారు. ఆయన వంటల్లో ఉన్న అసాధారణమైన రుచి కారణంగా చుట్టుపక్కల గ్రామాల్లో మంచి గుర్తింపు లభించింది. ఆర్డర్లు విపరీతంగా పెరగడంతో.. నారాయణ తన ఐదుగురు సోదరులను సహాయకులుగా తీసుకెళ్లేవారు. అలా ఆ కుటుంబమంతా వంటల తయారీలో ప్రావీణ్యం సంపాదించుకుంది. ఈ కుటుంబం ద్వారానే ఈ గ్రామానికి చెందిన మరికొందరు పాకశాస్త్రంలో ప్రసిద్ధి చెందారు. వీరి వంటల నైపుణ్యం రాజకీయ నాయకుల ఇళ్లల్లో జరిగే భారీ కార్యక్రమాల్లో, అలాగే ముఖ్యమైన పార్టీ సమావేశాల్లో భోజనాలు తయారు చేసే స్థాయికి చేరింది. నారాయణ కుటుంబం దగ్గర నేర్చుకున్న వారి ద్వారా ప్రస్తుతం తిమ్మాపూర్ గ్రామంలో సమీపంలోని తండాలో సుమారు 25 మందికి పైగా నిష్ణాతులైన వంట మాస్టర్లు అందుబాటులో ఉన్నారు. దీని ద్వారా పరోక్షంగా వంద మంది వరకు స్థానికులకు ఉపాధి లభిస్తోంది. ముఖ్యంగా.. వంట మాస్టర్లలో ఒకరైన ప్రణీత్.. గతంలో కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జరిగిన ప్రత్యేక కార్యక్రమాలలో మాంసాహార, శాఖాహార వంటకాలను వండి స్వయంగా



వడ్డించారు. తిమ్మాపూర్ వంట నిపుణుల సేవలు చుట్టుపక్కల గ్రామాలకు మాత్రమే పరిమితం కాకుండా.. ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, వరంగల్, హైదరాబాద్ జిల్లాలతో పాటు పొరుగు రాష్ట్రమైన మహారాష్ట్రలో జరిగే శుభకార్యాలకు కూడా వెళ్తుంటారు. వీరు క్వింటాలుకు రూ.5 వేల నుంచి రూ.7 వేల వరకు ఫీజు తీసుకుంటారు. వంటల సీజన్‌లో వీరు వృత్తిపరంగా ఉపాధి పొందుతూ.. మిగతా సమయాల్లో తమ గ్రామంలో వ్యవసాయ పనులను కూడా చేసుకుంటుంటారు. ఇలా తిమ్మాపూర్ గ్రామం వంటల ద్వారా ప్రత్యేక గుర్తింపు పొందటం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## అత్యాధునికంగా కాజీపేట రైల్వే స్టేషన్.. అందుబాటులోకి వచ్చేదెప్పుడు..?




కాజీపేట: రైల్వే స్టేషన్‌ను అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద అత్యాధునికంగా అభివృద్ధి చేసేందుకు గతంలోనే పనులు మ్నొదలు పెట్టారు. అయితే తాజాగా.. అభివృద్ధి పనులకు బ్రేక్ పడింది. రూ.36 కోట్లతో చేపట్టిన పనులు నత్తనడకన సాగుతున్నాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాజీపేట రైల్వే జంక్షన్‌లో అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ కింద చేపట్టిన సుమారు రూ.36 కోట్ల అభివృద్ధి పనులు నత్తనడకన సాగుతుండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పనులు ప్రారంభమై సంవత్సరం దాటినా.. ఒక్క రెండో తరగతి వెయిటింగ్ హాల్ మినహా మిగతా నిర్మాణాలు అసంపూర్తిగానే ఉన్నాయి. ప్లాట్‌ఫారాల ఆధునీకరణ, షెడ్ల నిర్మాణం, ఆధునిక కాలినడక వంతెన, స్టేషన్ ప్రాంగణం విస్తరణ వంటి పనులను ఈ పథకంలో భాగంగా చేపట్టారు. అయితే అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. కాజీపేటకు కేటాయించిన నిధుల్లో కొంత భాగాన్ని జనగామ, వరంగల్ రైల్వే స్టేషన్లకు పంపిణీ చేయడంతో పనుల వేగం తగ్గిందని తెలుస్తోంది. నిధుల కొరత కారణంగానే పనులు మధ్యలో ఆగిపోయాయనే ఆరోపణలు కూడా ఉన్నాయి. కాజీపేట రైల్వే స్టేషన్ నుంచి నిత్యం సుమారు 15,000 మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు. ముఖ్యంగా, స్టేషన్ ప్రాంగణంలో మొదలుపెట్టిన పనులు మధ్యలోనే ఆగిపోవడంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రధానంగా, ప్లాట్‌ఫారాలపై షెడ్లు సరిగా లేకపోవడంతో వర్షం పడితే ప్రయాణికులు తడిసిపోతున్నారు. మరుగుదొడ్లు కూడా నిర్మాణ దశలో ఉండటంతో ప్రయాణికుల కష్టాలు వర్ణనాతీతంగా మారాయి. అభివృద్ధి పనుల్లో ప్రధాన అడ్డంకులుగా కొన్ని కార్యాలయాల తరలింపు నిలిచింది. ఒకటో నంబరు ప్లాట్‌ఫారం చివర ఉన్న రైల్వే మెయిల్ సర్వీసు కార్యాలయాన్ని తొలగించి, ప్లాట్‌ఫారాన్ని విస్తరించాల్సి ఉంది. కొత్త భవనం నిర్మాణం పూర్తయినప్పటికీ.. గుత్తేదారు దాన్ని అప్పగించకపోవడంతో ఆర్‌ఎంఎస్ తరలింపు ప్రక్రియలో ఆలస్యం జరుగుతోంది. రైల్వే స్టేషన్ ప్రాంగణం పూర్తిగా అస్తవ్యస్తంగా, గుంతలమయమైన రోడ్డుతో వాహనాల రాకపోకలకు కష్టంగా ఉంది. ఇక్కడ ఉన్న రన్నింగ్ రూం, ఆర్‌పీఎఫ్ కార్యాలయాన్ని తొలగించాల్సి ఉంది. ఈ ఆర్‌పీఎఫ్ కార్యాలయానికి సంబంధించి కొత్త భవనాన్ని ప్లాట్‌ఫారం మీద నిర్మించాల్సి ఉంది. దీనికి మరో ఏడాది సమయం పట్టే అవకాశం ఉందని తెలుస్తోంది. మొదట స్టేషన్ లోపలి పనులను ప్లాట్‌ఫారాలు, షెడ్లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జి, లిఫ్టులు/ఎస్కేలేటర్‌లు పూర్తి చేసి, ఆ తర్వాత స్టేషన్ ముందు భాగాన పనులు చేపట్టాలని రైల్వే శాఖ యోచిస్తున్నట్టు గతంలో వార్తలు వచ్చాయి. కానీ, ఈ పనుల ఆలస్యం మాత్రం ప్రయాణికులకు అసౌకర్యాన్ని కలిగిస్తోంది. అధికారులు త్వరితగతిన నిధులు విడుదల చేసి.. పనుల్లో వేగం పెంచాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## అత్యాధునికంగా కాజీపేట రైల్వే స్టేషన్.. అందుబాటులోకి వచ్చేదెప్పుడు..?

కాజీపేట రైల్వే స్టేషన్‌ను అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద అత్యాధునికంగా అభివృద్ధి చేసేందుకు గతంలోనే పనులు మ్నొదలు పెట్టారు. అయితే తాజాగా.. అభివృద్ధి పనులకు బ్రేక్ పడింది. రూ.36 కోట్లతో చేపట్టిన పనులు నత్తనడకన సాగుతున్నాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాజీపేట రైల్వే జంక్షన్‌లో అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ కింద చేపట్టిన సుమారు రూ.36 కోట్ల అభివృద్ధి పనులు నత్తనడకన సాగుతుండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పనులు ప్రారంభమై సంవత్సరం దాటినా.. ఒక్క రెండో తరగతి వెయిటింగ్ హాల్ మినహా మిగతా నిర్మాణాలు అసంపూర్తిగానే ఉన్నాయి. ప్లాట్‌ఫారాల ఆధునీకరణ, షెడ్ల నిర్మాణం, ఆధునిక కాలినడక వంతెన, స్టేషన్ ప్రాంగణం విస్తరణ వంటి పనులను ఈ పథకంలో భాగంగా చేపట్టారు. అయితే అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. కాజీపేటకు కేటాయించిన నిధుల్లో కొంత భాగాన్ని జనగామ, వరంగల్ రైల్వే స్టేషన్లకు పంపిణీ చేయడంతో పనుల వేగం తగ్గిందని తెలుస్తోంది. నిధుల కొరత కారణంగానే పనులు మధ్యలో ఆగిపోయాయనే ఆరోపణలు కూడా ఉన్నాయి. కాజీపేట రైల్వే స్టేషన్ నుంచి నిత్యం సుమారు 15,000 మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు. ముఖ్యంగా, స్టేషన్ ప్రాంగణంలో మొదలుపెట్టిన పనులు మధ్యలోనే ఆగిపోవడంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రధానంగా, ప్లాట్‌ఫారాలపై షెడ్లు సరిగా లేకపోవడంతో వర్షం పడితే ప్రయాణికులు తడిసిపోతున్నారు. మరుగుదొడ్లు కూడా నిర్మాణ దశలో ఉండటంతో ప్రయాణికుల కష్టాలు వర్ణనాతీతంగా మారాయి. అభివృద్ధి పనుల్లో ప్రధాన అడ్డంకులుగా కొన్ని కార్యాలయాల తరలింపు నిలిచింది. ఒకటో నంబరు ప్లాట్‌ఫారం చివర ఉన్న రైల్వే మెయిల్ సర్వీసు కార్యాలయాన్ని తొలగించి, ప్లాట్‌ఫారాన్ని విస్తరించాల్సి ఉంది. కొత్త భవనం నిర్మాణం పూర్తయినప్పటికీ.. గుత్తేదారు దాన్ని అప్పగించకపోవడంతో ఆర్‌ఎంఎస్ తరలింపు ప్రక్రియలో ఆలస్యం జరుగుతోంది. రైల్వే స్టేషన్ ప్రాంగణం పూర్తిగా అస్తవ్యస్తంగా, గుంతలమయమైన రోడ్డుతో వాహనాల రాకపోకలకు కష్టంగా ఉంది. ఇక్కడ ఉన్న రన్నింగ్ రూం, ఆర్‌పీఎఫ్ కార్యాలయాన్ని తొలగించాల్సి ఉంది. ఈ ఆర్‌పీఎఫ్ కార్యాలయానికి సంబంధించి కొత్త భవనాన్ని ప్లాట్‌ఫారం మీద నిర్మించాల్సి ఉంది. దీనికి మరో ఏడాది సమయం పట్టే అవకాశం ఉందని తెలుస్తోంది. మొదట స్టేషన్ లోపలి పనులను ప్లాట్‌ఫారాలు, షెడ్లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జి, లిఫ్టులు/ఎస్కేలేటర్‌లు పూర్తి చేసి, ఆ తర్వాత స్టేషన్ ముందు భాగాన పనులు చేపట్టాలని రైల్వే శాఖ యోచిస్తున్నట్టు గతంలో వార్తలు వచ్చాయి. కానీ, ఈ పనుల ఆలస్యం మాత్రం ప్రయాణికులకు అసౌకర్యాన్ని కలిగిస్తోంది. అధికారులు త్వరితగతిన నిధులు విడుదల చేసి.. పనుల్లో వేగం పెంచాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## గుర్తుపెట్టుకోండి.. మూల్యం తప్పదు: హైదరాబాద్ సీపీ సజ్జనార్ వార్నింగ్

హైదరాబాద్: హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన వీసీ సజ్జనార్ అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతున్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌పై తీవ్ర హెచ్చరికలు జారీ చేస్తూ... మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు తప్పదని హెచ్చరించారు. డ్రగ్స్, సైబర్ నేరాలు, ఆన్‌లైన్ బెట్టింగ్‌లపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు. సుదీర్ఘ విరామం తర్వాత యూనిఫాం వేసుకున్న సీనియర్ ఐపీఎస్ అధికారి వీసీ సజ్జనార్ హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా (సీపీ) బాధ్యతలు చేపట్టి తమదైన మార్క్‌ను చూపించడం ప్రారంభించారు. బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారికి స్ట్రాంగ్ వార్నింగ్‌లు ఇస్తున్నారు. తాజాగా.. డ్రంక్ అండ్ డ్రైవ్ విషయంలో మందుబాబులకు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. గత నాలుగేళ్లుగా టీజీఎస్ఆర్టీసీ ఎండీగా పనిచేసిన సజ్జనార్.. ఇప్పుడు సీపీగా చార్జ్ తీసుకొని ఈ విషయంలో కఠినంగా వ్యవహరించాలని డిసైడ్ అయ్యారు. మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై ఉక్కుపాదం మోపుతామని.. ఈ నియమాన్ని ఉల్లంఘిస్తే జైల్లో ఊచలు లెక్కపెట్టాల్సి వస్తుందని ఆయన స్పష్టం



చేశారు. ఈ మేరకు సీపీ సజ్జనార్ డ్రంక్ అండ్ డ్రైవ్‌పై తమ అధికారిక ట్విట్టర్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. వాహనదారులకు హితవు పలుకుతూ.. బాధ్యతగల పౌరులుగా వ్యవహరించాలని కోరారు. 'మద్యం తాగి వాహనాలు నడిపి, రోడ్డు ప్రమాదాలకు కారణమై మీ జీవితానికి మీరే వెలకట్టలేని జరిమానాను విధించుకోవద్దు. డ్రంకెన్ డ్రైవ్ మీతో పాటు ఎన్నో కుటుంబాలకు తీరని శోకాన్ని మిగుల్చుతుంది. థింక్ బిఫోర్ యూ డ్రింక్ అండ్ డ్రైవ్. గుర్తుపెట్టుకోండి.. మద్యం తాగి వాహనం నడిపితే మూల్యం తప్పదు. బాధ్యత గల పౌరులుగా మద్యం తాగి వాహనం నడపకండి.' అని సజ్జనార్ ట్వీట్ చేశారు. ఇక హైదరాబాద్‌ను పట్టిపీడిస్తున్న డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతామని గతంలోనే సజ్జనార్ ప్రకటించారు. ఈ విషయంలో ఇతర రాష్ట్రాల పోలీసులతో సమన్వయం చేసుకుని.. అవసరమైతే అదనపు సిబ్బందిని కేటాయించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. నగరంలో పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, స్టాక్ మార్కెట్ పెట్టుబడులు, 'డిజిటల్ అరెస్టులు' పేరుతో వచ్చే మోసాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఇక, ఆన్‌లైన్ బెట్టింగ్‌ల కారణంగా యువత చెడిపోతోందని, బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్లలో పాల్గొనే వీఐపీలు ఆలోచించుకోవాలని ఆయన గట్టిగా హెచ్చరించారు. ట్రాఫిక్ సమస్య, కల్తీ ఆహారంపై ప్రత్యేక దృష్టి సారించి టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేస్తామని సజ్జనార్ స్పష్టం చేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపేవారిని 'రోడ్ టెర్రరిస్టులుగా' పరిగణించి కఠిన చర్యలు తీసుకుంటామని, మహిళలు, చిన్నారులపై వేధింపులకు పాల్పడితే సీరియస్‌గా తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు.

## ఎల్బీనగర్‌లో జన జాతర.. మెట్రో స్టేషన్‌లో కిక్కిరిసిన ప్రయాణికులు.. ప్లాట్‌ఫారం చేరడానికి 2 గంటలు

హైదరాబాద్: దసరా సెలవులు ముగియడంతో హైదరాబాద్‌కు తిరిగొస్తున్న ప్రయాణికులతో నగరం కిటకిటలాడుతోంది. ఎల్బీనగర్ మెట్రో స్టేషన్‌లో కిలోమీటరు మేర క్యూ లైన్లు, ప్లాట్‌ఫామ్‌కు చేరడానికి రెండు గంటల సమయం పడుతోంది. విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై కూడా భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వంతెన పనులు, వాహనాల రద్దీతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దసరా పండుగ సెలవులు ముగియడంతో సొంతూళ్లకు వెళ్లిన ప్రయాణికులు నగరానికి తిరుగు ప్రయాణం అయ్యారు. ఆదివారం సాయంత్రం నుంచే నగరానికి క్యూ కట్టారు. దీంతో టోల్ గేట్లు, బస్‌స్టాండ్లు మాత్రమే కాక.. మెట్రో రైల్వే స్టేషన్లు కూడా జనంతో కిటకిటలాడుతున్నాయి. ముఖ్యంగా.. సిటీకి ముఖద్వారం వంటి ఎల్బీనగర్ మెట్రో స్టేషన్ వద్ద పరిస్థితి తీవ్రంగా మారింది. ప్రయాణికులు పెద్ద ఎత్తున స్టేషన్‌కు పోటెత్తటంతో ఎల్బీనగర్ ప్రాంతం జనజాతరను తలపిస్తోంది. ఎల్బీనగర్ మెట్రో స్టేషన్‌ను నమ్ముకున్న ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రద్దీని నియంత్రించడంలో భాగంగా మెట్రో సిబ్బంది ప్రయాణికులను క్యూ పద్ధతిలో పంపించాల్సి వస్తోంది. అయితే ఈ క్యూ లైన్ ఏకంగా ఒక కిలోమీటర్ మేర విస్తరించడం గమనార్హం. ఈ భారీ రద్దీ కారణంగా.. ప్రయాణికులు క్యూ లైన్‌లో నిలబడి ప్లాట్‌ఫారం చేరడానికి సుమారు రెండు గంటల సమయం పడుతోంది. ఇంత సుదీర్ఘ సమయం వేచి ఉండాల్సి రావడంతో.. ప్లాట్‌ఫారం ఎక్కేందుకు వేచి చూస్తున్న ప్రయాణికులు తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. నిత్యం రద్దీగా ఉండే ఎల్బీనగర్ స్టేషన్.. పండుగ సెలవుల అనంతరం మరింత రద్దీగా మారి మెట్రో సిబ్బందికి కూడా రద్దీని నియంత్రించడం కష్టంగా మారింది. నగరంలోకి ప్రవేశించే ప్రధాన మార్గాల్లో ఒకటిగా ఉన్న ఎల్బీనగర్ మెట్రో స్టేషన్, పాత, కొత్త నగరాలను కలిపే ముఖ్య కూడలి కావడంతో రద్దీ పెరిగిన ప్రతిసారీ ఈ తరహా ఇబ్బందులు తలెత్తుతున్నాయి. మెట్రో అధికారులు రద్దీని దృష్టిలో ఉంచుకుని అదనపు టికెట్ కౌంటర్లు, మరిన్ని రైళ్లను నడపడం ద్వారా ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రయాణికులు కోరుతున్నారు. ఇక విజయవాడ- హైదరాబాద్ జాతీయ రహదారిపై వరుసగా రెండో రోజు భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ముఖ్యంగా.. నల్గొండ జిల్లాలోని చిట్యాల నుంచి పెద్దకాపర్తి వరకు దాదాపు 4 కిలోమీటర్ల మేర వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. పెద్దకాపర్తి, చిట్యాల ప్రాంతాల్లో జరుగుతున్న వంతెన నిర్మాణ పనుల కారణంగా ఈ ట్రాఫిక్ సమస్య మరింత తీవ్రమైంది. పనుల వల్ల రోడ్డు ఇరుకుగా మారడంతో వాహనాలు అత్యంత నెమ్మదిగా కదులుతున్నాయి. జాతీయ రహదారిపై రద్దీ కేవలం వంతెనల వద్దే కాకుండా.. పంతంగి టోల్ ప్లాజాతో పాటు చౌటుప్పల్, దండు మల్కాపురం వంటి ప్రాంతాల్లో కూడా వాహనాలు బారులు తీరాయి. వేలాది



వాహనాలు ఒకేసారి నగరానికి చేరుకోవడంతో ఈ కీలక ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించే ప్రయత్నం చేస్తున్నారు. హైదరాబాద్‌లోని ఎల్బీనగర్ పరిధి చింతలకుంట నుంచి కొత్తపేట వరకు భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఇక్కడ చింతలకుంట పైవంతెనపై ట్రావెల్స్ బస్సులు నిలిచిపోవడంతో పరిస్థితి మరింత దిగజారింది. ఈ ట్రాఫిక్ జామ్ కారణంగా ఉదయాన్నే కార్యాలయాలకు వెళ్లే ఉద్యోగులు, దినసరి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

## ఏపీలో ఆ విద్యార్థులకు భారీ ఊరట.. రూ.10,600 కట్టక్కర్లేదు, కీలక ప్రకటన

అమరావతి : ఏపీలో ఎంబీబీఎస్ విద్యార్థులకు శుభవార్త. 2025-26 విద్యా సంవత్సరానికి కన్వీనర్ కోటాలో సీటు పొందిన వారికి యూనివర్సిటీ ఫీజు మినహాయింపు లభించింది. వైద్యారోగ్యశాఖలో పాలనా వేగాన్ని పెంచేందుకు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇకపై పలు అంశాలపై అధికారులే నిర్ణయాలు తీసుకుంటారు. అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాతపరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఇటు రాజస్థాన్ అధికారులు ఏపీలో సంక్షేమ పథకాలను పరిశీలించేందుకు పర్యటిస్తున్నారు. ఏపీలో ఎంబీబీఎస్ విద్యార్థులకు ఊరట లభించింది.. ఆ ఫీజును మినహాయిస్తూ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. విజయవాడలోని ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం దీనిపై కీలక ప్రకటన చేసింది. 2025-26 విద్యా సంవత్సరానికి ప్రభుత్వ వైద్య కళాశాలల్లో కన్వీనర్ కోటాలో ఎంబీబీఎస్ సీటు పొందిన విద్యార్థులకు ఇది వర్తిస్తుంది. తర్వాతి కౌన్సెలింగ్‌లలో అదే కాలేజీలో ఆలిండియా కోటాలో సీటు వస్తే, వారికి యూనివర్సిటీ ఫీజు మినహాయింపు ఉంటుంది. ఈ విషయాన్ని విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ వి రాధికారెడ్డి తెలిపారు. ప్రస్తుతం, వివిధ కాలేజీల్లో ప్రవేశాలు పొందిన విద్యార్థులు యూనివర్సిటీకి రూ.10,600 ఫీజు చెల్లించాలి. ఈ మినహాయింపు పొందడానికి, ఆయా మెడికల్ కాలేజీల ప్రిన్సిపాళ్లకు కేటాయింపు పత్రాలు అందజేయాల్సి ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ వైద్యారోగ్యశాఖలో పాలనా వేగాన్ని పెంచడానికి కీలక నిర్ణయం తీసుకున్నారు. మంత్రి సత్యకుమార్‌యాదవ్, కార్యదర్శి సౌరభ్‌గౌర్ రూపొందించిన ప్రణాళికలను ఆమోదించారు. దీని ప్రకారం, ఇకపై 45 ముఖ్యమైన అంశాలలో కేవలం 17 అంశాలకు మాత్రమే మంత్రి



ఆమోదం అవసరం. మిగిలిన విషయాలపై అధికారులు నిర్ణయాలు తీసుకుంటారు. వైద్యారోగ్యశాఖ కార్యదర్శి 15 అంశాలపై తుది నిర్ణయాలు తీసుకుంటారు. కోర్టు ఆదేశాలను అమలు చేయడం, కొత్త నియామకాలు, సిబ్బంది వైద్య ఖర్చుల చెల్లింపు, సెలవులు మంజూరు వంటివి ఇందులో ఉన్నాయి. డిప్యూటీ కార్యదర్శి, సంయుక్త కార్యదర్శి, అదనపు కార్యదర్శులు కలిసి 13 అంశాలను చూసుకుంటారు. సెక్షన్ ఆఫీసర్ స్థాయి సిబ్బంది ఇంక్రిమెంట్లు, ఇతర చెల్లింపులు, RTI దరఖాస్తులు, వివిధ విభాగాల మధ్య సమన్వయం వంటి పనులు వీరి పరిధిలోకి వస్తాయి. ఈ కొత్త విధానం వల్ల పనులు మరింత వేగంగా జరుగుతాయని వైద్యారోగ్యశాఖ తెలిపింది. రాష్ట్ర పోలీసు నియామక మండలి ఆదివారం అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (ఏపీపీ) పోస్టుల భర్తీకి రాతపరీక్ష ప్రశాంతంగా ముగిసింది. మొత్తం 2,103 మంది అభ్యర్థులకు గాను 1,494 మంది (71.04 శాతం) హాజరయ్యారు. సోమవారం నుంచి అధికారిక వెబ్‌సైట్‌లో కీ అందుబాటులో ఉంటుంది. అభ్యంతరాలు ఉంటే ఈ నెల 8న సాయంత్రం 5 గంటలలోగా తెలియజేయాలని బోర్డు ఛైర్మన్ రాజీవ్‌కుమార్ మీనా తెలిపారు. ఈ పరీక్ష విశాఖపట్నం, కాకినాడ, కర్నూలు, గుంటూరు కేంద్రాల్లో జరిగింది. పరీక్షకు హాజరైన వారి శాతం 71.04. అభ్యంతరాలుంటే ఈ నెల 8న సాయంత్రం 5 గంటల్లోగా తెలియజేయాలని సూచించారు. రాజస్థాన్ ప్రణాళిక శాఖ అధికారులు ఇవాళ ఆంధ్రప్రదేశ్‌లో పర్యటిస్తారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను పరిశీలిస్తారు. అధికారులు మొదట సచివాలయంలో పథకాల గురించి తెలుసుకుంటారు.. ఆ తర్వాత కొన్ని ముఖ్యమైన అభివృద్ధి పనులను పరిశీలిస్తారు. అమరావతి నిర్మాణం, జల్‌జీవన్ మిషన్, అమృత్, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం గురించి చెబుతారు. పీ4, అన్నక్యాంటీన్లు, పాలనలో సాంకేతికత వినియోగం వంటి విషయాలపైనా వారికి అవగాహన కల్పిస్తారని 20 సూత్రాల కార్యక్రమం అమలు ఛైర్మన్ లంకా దినకర్ తెలిపారు. రాజస్థాన్ అధికారులు కొన్ని ప్రాంతాలను సందర్శిస్తారని.. ఎన్టీఆర్ జిల్లాలోని విజన్ ప్లాన్ సెంటర్‌ను పరిశీలిస్తారన్నారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లను కూడా వారు సందర్శిస్తారన్నారు.

# Violence Erupts During Durga Puja Immersion in Cuttack; Internet Suspended, Prohibitory Orders Imposed

Clashes broke out in Cuttack during Durga Puja idol immersion near Haathi Pokhari, leading to injuries, property damage, and heightened tensions across the city. The unrest reportedly began over objections to loud music, escalating into stone-throwing that injured Cuttack DCP Khilari Rishikesh Dnyandeo and several others. Vehicles and stalls were also damaged.In response, the Odisha government imposed prohibitory orders in 13 police station areas and suspended internet services across the city, effective from 7 pm on October 5 to 7 pm on October 6. The measures cover platforms such as WhatsApp, Facebook, Instagram, and X and aim to prevent misinformation while maintaining public order.Assistant Fire Officer Sanjeeb Kumar Behera reported multiple fires set by rioters near Gouri Shankar Park, which were extinguished promptly. Police used mild force to disperse the crowd, and immersion activities were paused for nearly three hours before resuming under tight security. All idols were successfully immersed by 9:30 am.The clashes also affected a proposed bike rally, which police had denied permission for, fearing further unrest. Stone-throwing during the enforcement of this order injured eight police officers. Officials confirmed that earlier reports of fatalities among the injured were false.The Vishwa Hindu Parishad (VHP) blamed authorities for failing to maintain law and order and announced a dawn-to-dusk bandh in Cuttack on October 6. The Biju Janata Dal (BJD) attributed the violence to "anti-social elements" attempting to disrupt communal harmony. Chief Minister Mohan Charan Majhi assured strict action against perpetrators and directed officials to provide free medical care for the injured.The Chief Minister's Office called for calm, emphasizing Cuttack's legacy of communal harmony and vigilance over sensitive areas. So far, six arrests have been made based on CCTV footage, drone imagery, and eyewitness accounts, with more suspects expected to be identified.

## Mount Everest Weather Fury: Blizzards, Floods, and Landslides Devastate Nepal, India, Tibet, and Bhutan



Nature's fury has unleashed unprecedented devastation across the Himalayan belt, from the icy slopes of Mount Everest to the lush hills of Darjeeling. Torrential rains and blizzards have triggered deadly landslides, flash floods, and infrastructure collapse, leaving dozens dead and hundreds stranded across Nepal, India, Tibet, and Bhutan.On the Tibetan side of Mount Everest, nearly 1,000 climbers and locals remain trapped after a massive blizzard blocked all mountain routes. Chinese state media reported that rescue teams and local villagers are braving extreme conditions at altitudes above 4,900 metres to reach those stranded since Friday evening. The storm, which dumped heavy snow through Saturday, has made access routes impassable.Nepal has been the hardest hit, with over 50 people killed since torrential rains began on Friday. Flash floods and landslides swept through the Koshi Province, destroying homes and roads. Between Saturday morning and Sunday morning alone, 37 deaths were reported from floods, lightning strikes, and road accidents, according to the PTI.In neighbouring India, Darjeeling and North Bengal witnessed relentless rain that exceeded all forecasts. The collapse of the Dudhia iron bridge on Sunday underscored the severity of the deluge. Officials confirmed at least 20 fatalities as rivers overflowed and submerged vast areas.Chief Minister Mamata Banerjee described the situation as "unprecedented," revealing that over 300 mm of rain fell within 12 hours in North Bengal. "There was excessive flow of water into the Sankosh river and from Bhutan and Sikkim," she said, adding that rescue and relief efforts are in full swing.

Infrastructure in Ruins

Across Darjeeling, Kalimpong, Jalpaiguri, Alipurduar, and Matigara, key transport routes have been washed away or blocked by landslides. Two major iron bridges collapsed, and large swathes of farmland remain underwater. Authorities have deployed disaster response teams to restore access to cut-off regions.

Bhutan Seeks India's Help

In Bhutan, flash floods near the Amochu River stranded several families and workers in temporary housing camps. With a Drukair rescue helicopter grounded due to poor visibility, Bhutan sought urgent assistance from Indian forces. A coordinated Indo-Bhutan operation is now underway to airlift those trapped.

Crisis Continues


The overall picture remains grim, with heavy rainfall forecast to continue across parts of the eastern Himalayas. Rescue teams are racing against time to reach isolated communities, even as landslides and washed-out bridges hamper operations.

# Supreme Court Questions Non-Disclosure of NSA Detention to Sonam Wangchuk's Wife




The Supreme Court has raised concerns over why Gitanjali J Wangmo, wife of climate activist Sonam Wangchuk, was not informed of the reasons behind her husband's detention under the National Security Act (NSA). The detention follows recent violent incidents in Ladakh, and the court has scheduled a hearing on October 14. Notices have been issued to the Centre, Jammu & Kashmir, and Rajasthan in response to Wangmo's habeas corpus plea.Wangmo's petition, filed under Article 32, challenges the detention as unlawful under Article 22, arguing that neither she nor Wangchuk received a formal explanation for his arrest. Senior counsel Kapil Sibal, representing Wangmo, stressed that without a copy of the detention notice, the family cannot legally contest the detention.The Solicitor General of India, Tushar Mehta, countered that Wangchuk had been informed of the reasons and had met his brother after detention. Sibal maintained that the family had no documentation and could communicate with Wangchuk only via intercom.Sibal requested that Wangmo be allowed to visit her husband. Mehta stated that 12 individuals had been permitted to meet Wangchuk and asserted that no one had been barred. He cautioned against media narratives suggesting Wangchuk was deprived of medicine or family access, calling such claims attempts to create "false hype."The bench noted that while the law mandates serving the grounds of detention to the detainee, there should be no objection to providing a copy to the spouse. However, no orders were issued at this stage. The court instructed authorities to ensure Wangchuk receives necessary medicine and medical care, as he had been detained without belongings and had been fasting.When asked about her attempts to meet her husband, Wangmo stated she visited Jodhpur last week but was denied access. The bench cautioned both sides against making emotional arguments.The Supreme Court also questioned why Wangmo had not approached a High Court first. Sibal replied that the detention order came from the Centre, leaving no clear High Court to petition. The bench refrained from further comments and asked the parties to wait for the October 14 hearing.

# Pakistan's Defence Minister Khawaja Asif Threatens India After Army Chief's Warning



Following stern warnings from Indian military leaders, Pakistan's Defence Minister Khawaja Asif issued a threat against India. He stated that India would be "buried under the wreckage of its warplanes" if tensions escalated. This came after Indian Army Chief Gen Upendra Dwivedi warned Islamabad about its support for terrorism, suggesting it could lead to its removal from the world map.Asif accused Indian leaders of making "provocative statements" as an attempt to regain credibility. He referred to these remarks as a "failed attempt" to restore their reputation after Operation Sindoor in May. Asif mentioned a score of 0-6, hinting at unverified claims of Pakistan downing six Indian jets during the operation, though no evidence was provided.Operation Sindoor began on May 7 in response to the April 22 Pahalgam terror attack. The Indian military targeted terror infrastructure in Pakistan and Pakistan Occupied Kashmir. The operation led to four days of intense clashes, concluding with an agreement to cease military actions on May 10. India maintains that Pakistan sought an end to hostilities after significant damage to its military infrastructure.On October 4, Gen Dwivedi cautioned Pakistan against sponsoring terrorism if it wished to remain on the world map. He emphasized that New Delhi's restraint during Operation Sindoor would not be repeated in future conflicts. "This time we will take a step forward and act in a manner that will make Pakistan think whether it wants to remain on the world map or not," he stated.Air Chief Marshal AP Singh revealed that at least twelve Pakistani aircraft, including F-16 jets, were destroyed or damaged during Operation Sindoor. He dismissed Islamabad's claims of Indian losses as "fanciful stories." Intelligence reports indicated damage to radars, command centres, runways, and hangars at multiple locations in Pakistan.At an event in Hyderabad, Defence Minister Rajnath Singh highlighted India's readiness to cross borders if necessary for national security. Citing past operations like the 2016 surgical strike and 2019 Balakot airstrike, he warned Pakistan against any misadventure in the Sir Creek sector, promising a response strong enough to alter "history and geography."The already tense relations between India and Pakistan worsened after the April 22 Pahalgam terror attack that claimed 26 lives. In response, India took diplomatic measures such as pausing the Indus Waters Treaty. New Delhi has made it clear that future talks with Islamabad will focus solely on the return of Pakistan Occupied Kashmir (POK) to India.

# Dasara Dhamaka: All Time Record Liquor Sales In Telangana!



The Dasara festival is often celebrated in Telangana with great amount of liquor consumption, and the same trend was exhibited this year as well.Liquor sales in Telangana increased by 7 percent during the Dasara season compared to last year. According to the state excise department, total liquor revenue in September 2025 reached ?3,048 crore, up from ?2,838 crore in September 2024.Officials said the rise was mainly due to heavy buying before the Gandhi Jayanti dry day on October 2, when alcohol sales are banned across the state.In just three days from September 29 to October 1, Telangana recorded liquor sales worth ?697.23 crore, which was almost 60 to 80 percent higher than the same period last year. People rushed to buy in advance, leading to record single-day sales in several districts.The data also shows a difference in what people preferred to drink. Indian Made Liquor (IML) sales increased from 28.81 lakh cases last year to 29.92 lakh cases this year. However, beer sales fell from 39.71 lakh cases to 36.46 lakh cases, possibly because of cooler weather or changing consumer choices.Officials say festival seasons like Dasara always boost liquor sales, but this year's growth was stronger than expected. While the increase in sales brought higher tax revenue to the government, experts warn it also highlights concerns about rising alcohol consumption during festive times.

## Lawyer Hurls Shoe At Chief Justice BR Gavai, Says Won't Tolerate Insult To Sanatana



The Supreme Court experienced a tense moment on Monday when a lawyer attempted to hurl a shoe at Chief Justice of India BR Gavai during a hearing. Despite the commotion, Chief Justice Gavai maintained his composure and continued with the proceedings without any disruption.As the accused was being escorted out, he shouted, "India will not tolerate the insult of Sanatan Dharma." The police promptly detained the lawyer, ensuring that order was restored in the courtroom.Chief Justice Gavai's calm demeanour was evident as he addressed the court after the incident. He stated, "Don't get distracted by all this. These things do not affect me. Continue with the hearing." His words reassured everyone present and allowed the session to proceed smoothly.This incident follows recent criticism faced by Chief Justice Gavai over his remarks regarding a plea for restoring a damaged Vishnu idol in Madhya Pradesh. His comment, "go and ask the deity itself," had sparked controversy weeks earlier.The courtroom drama unfolded just weeks after this controversy, adding another layer to the ongoing discussions surrounding Chief Justice Gavai's statements and actions. Recommended For You Javeline Star Navdeep Singh Shines As India Finishes With Record Medal Haul in World Para Athletics Despite these challenges, Chief Justice Gavai's ability to maintain focus and continue with judicial duties highlights his dedication to upholding justice without being swayed by external distractions. The swift action taken by authorities ensured that the situation was contained quickly, allowing legal proceedings to resume without further interruptions.

## Namma Metro Pink Line Opening Date: 7.5 km Stretch to Open Between Kalena Agrahara and Tavarekere by 2026

Bengaluru's Namma Metro is rapidly expanding, with the Pink Line set to open in two phases by December 2026. This new corridor promises to enhance connectivity across key city areas and improve the overall commuter experience. According to latest update, the Bangalore Metro Rail Corporation Limited (BMRCL) has once again postponed the opening of the elevated Pink Line, extending the deadline to May 2026. As per BMRCL's schedule, the 7.5 km stretch was initially expected to open by the end of 2025 but was later pushed to March 2026.This section of the line includes six stations - Kalena Agrahara, Hulimavu, IIM Bangalore, JP Nagar 4th Phase, Jayadeva, and Tavarekere (Swagat Cross Road). According to officials, construction delays and logistical issues have forced the latest extension.Once the Pink Line becomes operational, it will enable the complete functioning of the Jayadeva Interchange station, a key hub connecting the Pink and Yellow Lines.The R.V. Road-Bommasandra Yellow Line, which was partially opened in August 2025, is already in use. The 13 km underground section of the Pink Line, from Dairy Circle to Nagawara, is expected to open around December of the same year, along with the Blue Line connecting Silk Board to K.R. Puram."The 7.5 km stretch from Kalena Agrahara to Tavarekere will be commissioned first. BMRCL has signed an agreement with BEML for the supply of 60 train sets for the Pink and Blue Lines under Phase 2A and 2B," an official said.The prototype train from BEML is expected to arrive by the end of October, after which testing will be carried out at the Kothanur depot and on the Pink Line main track.Officials said that testing and mandatory approvals could take a few months after the prototype's arrival."We will require four train sets for the initial operations of the elevated Pink Line. The line is expected to be operational by May 2026. More trains will be added based on ridership demand," a Metro official said.

## Trump Asks US Universities To Reduce International Students!




The President of United States, Donald Trump has been taking very radical decisions when it comes to the international population. He has done the same now again as he cracked down on the international student population in the United States.According to the latest reports, the White House sent a memo on October 2, 2025, to nine U.S. universities (including MIT, UPenn, and USC), proposing a 15% cap on international undergraduate enrollment and 5% from any single country in exchange for federal funding benefits, though it's an optional agreement rather than a universal directive.This would essentially mean that the total international student population in university should not cross 15% of its overall capacity. On top of that only less than 5% must go to a single country.This policy aligns with the Trump administration's broader agenda for "viewpoint diversity," requiring universities to screen international applicants for alignment with American values and share student data with DHS.As India supplies over 331,000 international students annually (29% of U.S. total), the cap could severely limit opportunities for Indian applicants, potentially reducing the $45 billion economic boost from such students.Appear that Trump is doing everything in his power to mitigate the international population and also cracking down on the Indian population in the country.

## What A Genius Idea! AP Govt To Launch Uber Like App For Auto Drivers





The government of Andhra Pradesh, which is led by the NDA alliance is taking several reformative decisions with regard to public policy making, and they are back on the job now.Chief Minister N. Chandrababu Naidu, has launched a new welfare initiative called "Uber Taraha Yojana" to support auto drivers in Andhra Pradesh.Under this scheme, the government will provide financial aid and modern facilities to improve the lives of auto drivers. Speaking at the launch event, Naidu said that the program aims to help drivers earn better incomes and ensure social security for their families.The scheme includes vehicle insurance, fuel subsidies, and financial assistance for maintenance. The government also plans to introduce digital payment systems and GPS tracking for improved passenger safety. Over 2.90 lakh auto drivers are expected to benefit from this initiative.Naidu emphasized that empowering workers is key to economic progress. TDP leader Nara Lokesh stated that the government is also focusing on improving education standards and creating job opportunities for youth.Additionally, efforts are being made to enhance public transport safety and women's self-employment through e-auto schemes. The government announced that welfare programs will continue to reach every household, reflecting its commitment to inclusive development and the welfare of the working class.

## After Chandra, Another Indian Motel Owner Killed!




It was only very recently that an Indian origin model owner named Chandra Nagamallaiah was brutally murdered by an illegal immigrant. This incident sent horror down the spines of Indian community in the United States.And now we have another such incident. An Indian-origin motel owner, Rakesh Ehagaban, aged 51, was tragically shot dead in the United States. The incident occurred when Rakesh stepped out of his motel to check on a disturbance in the parking lot.Reports state that he approached the suspect, Stanley Eugene West, 37, and asked, "Are you alright, bud?" In response, the man suddenly pulled out a gun and shot Rakesh in the head, killing him instantly.Earlier, the same suspect had shot a woman, believed to be his companion, in the neck while she sat in a car with a child. Despite her severe injuries, she managed to drive to a nearby auto service center and was rushed to a hospital in critical condition.After the shooting, West fled in a U-Haul van, leading to a police chase and shootout in East Hills, Pittsburgh. During the encounter, a detective was injured, and the suspect was also shot before being taken into custody.This shocking incident has once again raised concerns about the safety of Indian-origin motel owners in the U.S., following the recent murder of another Indian motel manager in Texas. Authorities continue to investigate the motive behind the brutal attack.







# చిత్తుగా ఓడినా.. చరిత్ర సృష్టించిన పాకిస్థాన్



మహిళల వన్డే ప్రపంచకప్ 2025 టోర్నీలో పాకిస్థాన్ జట్టు పరాజయాల పరంపర కొనసాగుతోంది. భారత మహిళల జట్టుతో ఆదివారం జరిగిన తమ రెండో లీగ్ మ్యాచ్‌లో పాకిస్థాన్ 88 పరుగుల భారీ తేడాతో చిత్తయ్యింది. ఈ మ్యాచ్‌లో ఓడినా పాకిస్థాన్ మహిళల జట్టు సరికొత్త రికార్డ్‌తో చరిత్ర సృష్టించింది. మహిళల వన్డే క్రికెట్ చరిత్రలోనే భారత్ జట్టును పాకిస్థాన్ ఆలౌట్ చేయడం ఇదే తొలిసారి. ఈ మ్యాచ్‌లో భారత్ ఆలౌట్ అయినప్పటికీ.. భారీ విజయాన్ని సొంతం చేసుకుంది.కొలంబో వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు పాకిస్థాన్ బౌలర్లు గట్టి షాకిచ్చారు. కట్టుదిట్టమైన బౌలింగ్‌తో క్రమం తప్పకుండా వికెట్లు తీసారు. స్మృతి మంధాన(23), కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్(19) నిరాశపర్చడంతో భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 247 పరుగులకే కుప్పకూలింది. ప్రతికా రావల్(31), హర్లీన్ డియోల్(46), జెమీమా రోడ్రిగ్స్(32), రిచా ఘోష్(35 నాటౌట్) టాప్ స్కోరర్లుగా నిలిచారు. పాకిస్థాన్ బౌలర్లలో డయానా బైగ్(4/69) నాలుగు వికెట్లు తీయగా.. సదియా ఇక్బాల్, ఫాతిమా సనా రెండేసి వికెట్లు పడగొట్టారు. రమీన్ షమీమ్, నష్రా సంధు చెరో వికెట్ పడగొట్టారు.ఈ మ్యాచ్‌కు ముందు ఇరు జట్ల మధ్య 11 వన్డేలు జరగ్గా..ఒక్కసారి కూడా టీమిండియాను పాకిస్థాన్ ఆలౌట్ చేయలేకపోయింది. భారత భీకర బ్యాటింగ్ లైనప్‌ను కుప్పకూల్చినప్పటికీ.. ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్‌కు నిరాశే ఎదురైంది. 248 పరుగుల లక్ష్యచేధనలో పాకిస్థాన్ 159 పరుగులకే కుప్పకూలి ఘోర పరాజయాన్ని చవిచూసింది. వన్డే క్రికెట్‌లో పాకిస్థాన్‌పై భారత్ 12వ విజయం సాధించింది. 12 మ్యాచ్‌లకు 12 గెలిచి తమ ఆధిపత్యాన్ని చాటుకుంది.ఈ టోర్నీలో పాకిస్థాన్‌కు ఇది వరుసగా రెండో పరాజయం. బంగ్లాదేశ్ జట్టుతో జరిగిన తొలి మ్యాచ్‌లోనూ పాకిస్థాన్ 7 వికెట్ల తేడాతో చిత్తయ్యింది. మరోవైపు భారత మహిళల జట్టు వరుసగా రెండో మ్యాచ్ గెలిచింది. శ్రీలంకతో జరిగిన తొలి మ్యాచ్‌లో డీఎల్ఎస్ పద్దతిన 59 పరుగుల తేడాతో గెలిచింది. టీమిండియా తమ తదుపరి మ్యాచ్‌లో సౌతాఫ్రికాతో గురువారం తలపడనుంది. మరోవైపు పాకిస్థాన్ బుధవారం ఆస్ట్రేలియాను ఢీకొట్టనుంది.

# అతను గంభీర్ గారి తాలుకా.. అందుకే భారత జట్టులో చోటు: క్రిష్ శ్రీకాంత్

టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌పై మాజీ క్రికెటర్ క్రిష్ శ్రీకాంత్ విమర్శలు గుప్పించాడు. తమకు నచ్చిన ఆటగాళ్లనే భారత జట్టులోకి తీసుకుంటున్నాడని ఆరోపించాడు. ముఖ్యంగా యువ పేసర్ హర్షిత్ రాణాను ఆస్ట్రేలియా పర్యటనకు ఎంపిక చేయడాన్ని తప్పుబట్టాడు. మూడు వన్డేలు, ఐదు టీ20ల సిరీస్ కోసం ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లే భారత జట్లను సెలెక్టర్లు గత శనివారం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ పర్యటన కోసం ఎంపిక చేసిన వన్డే జట్టులో భారత సెలెక్టర్లు సంచలన మార్పులు చేశారు.టీమిండియా వన్డే సారథ్య బాధ్యతల నుంచి రోహిత్ శర్మను తప్పించి శుభ్‌మన్ గిల్‌ను కెప్టెన్‌గా నియమించారు. వన్డే ప్రపంచకప్ 2027 నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. కెప్టెన్సీ కోల్పోయినా ఆటగాడిగా రోహిత్ శర్మ జట్టులో చోటు దక్కించుకున్నాడు. విరాట్ కోహ్లీ కూడా రీఎంట్రీ ఇచ్చాడు. రవీంద్ర జడేజాపై వేటు వేసిన సెలెక్టర్లు నితీష్ కుమార్ రెడ్డికి అవకాశం కల్పించారు. సిరాజ్ వన్డే టీమ్‌లోకి రీఎంట్రీ ఇవ్వగా.. బుమ్రాకు రెస్ట్ ఇచ్చారు.టీ20లతో పాటు వన్డే ఫార్మాట్‌కు కూడా హర్షిత్ రాణాను సెలెక్టర్లు ఎంపిక చేయడం ఇప్పుడు సోషల్ మీడియా వేదికగా తీవ్ర చర్చనీయాంశమైంది. కేకేఆర్ ప్లేయర్‌గా హర్షిత్ రాణా.. గంభీర్‌కు ప్రియ శిష్యుడని నెటిజన్లు ఆరోపిస్తున్నారు. టీ20ల్లో అదరగొడుతున్న అర్ష్‌దీప్ సింగ్‌ను కాదని, హర్షిత్ రాణాను ఎంపిక చేయడం ఏంటని ప్రశ్నిస్తున్నారు.జట్టు సెలెక్షన్‌పై మాట్లాడిన కృష్ణమాచారి శ్రీకాంత్ కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు. హర్షిత్ రాణా.. గంభీర్ తాలుకా కావడంతోనే భారత జట్టులో చోటు దక్కించుకుంటున్నాడని ఆరోపించాడు. 'భారత జట్టులో హర్షిత్ రాణా తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నాడు. అతను శాశ్వత ప్లేయర్‌గా మారిపోయాడు. ఎందుకంటే అతను గౌతమ్ గంభీర్‌కు ప్రియమైన శిష్యుడు. అందుకే అతనికి గంభీర్ ప్రాధాన్యం ఇస్తున్నాడు. భారత జట్టులో కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తర్వాత హర్షిత్ రాణా పేరే ఉంటుంది.'అని క్రిష్ శ్రీకాంత్ పేర్కొన్నాడు.గాయంతో ఈ పర్యటనకు దూరమైన హార్దిక్ పాండ్యా స్థానంలో తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డిని ఎంపిక చేయడాన్ని కూడా క్రిష్ శ్రీకాంత్ తప్పుబట్టాడు. హార్దిక్ పాండ్యాకు సరైన ప్రత్యామ్నాయ ఆటగాడు రవీంద్ర జడేజా అని, నితీష్‌ను బ్యాటర్‌గా తీసుకోవాల్సిందని అభిప్రాయపడ్డాడు.

**ఆస్ట్రేలియా పర్యటనకు ఎంపికైన భారత వన్డే జట్టు:**

శుభ్‌మన్ గిల్(కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, అక్షర్ పటేల్, కేఎల్ రాహుల్(కీపర్), ధ్రువ్ జురెల్, యశస్వి జైస్వాల్, నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా, మహమ్మద్ సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిధ్ కృష్ణ.

# రవితేజ 'మాస్ జాతర'.. సరైన మెలోడీ సాంగ్ ఆగయా..

టాలీవుడ్ మాస్ మహారాజా రవితేజ ఇప్పుడు మాస్ జాతర మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. కంప్లీట్ మాస్ ఎంటర్టైనర్ గా భాను భోగవరపు దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమా.. అక్టోబర్ 31వ తేదీన రిలీజ్ అవ్వనుంది. దీంతో మేకర్స్ ఇప్పటికే ప్రమోషన్స్ ను స్టార్ట్ చేశారు.ఇప్పటికే విడుదల చేసిన పోస్టర్స్, టీజర్ కు సూపర్ రెస్పాన్స్ వచ్చింది. ఆడియన్స్ లో సాలిడ్ బజ్ క్రియేట్ అయింది. దీంతో సినీ ప్రియులు, రవితేజ ఫ్యాన్స్.. మంచి హోప్స్ పెట్టుకున్నారు. అయితే మ్యూజికల్ ప్రమోషన్స్ లో భాగంగా ఇప్పటి వరకు మేకర్స్ రిలీజ్ చేసిన రెండు సాంగ్స్ కూడా ప్రేక్షకులను మెప్పించాయి.సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ గా మారాయి. భీమ్స్ సిసిరోలియో అందించిన మ్యూజిక్ కు ఫిదా అయ్యారు. సాంగ్స్ అదిరిపోయాయని అంతా కామెంట్లు పెట్టారు. తాజాగా మేకర్స్ మరో సాంగ్ ను రిలీజ్ చేశారు. కంప్లీట్ మాస్ ఎంటర్టైనర్ నుంచి సరైన మెలోడీ హుడియో హుడియో ప్రోమోను సోమవారం ఉదయం విడుదల చేశారు.నా గుండె గాలిపటమల్లె ఎగరేసేవే అంటూ సాగుతున్న సాంగ్ ను దేవ్ రాయగా.. భీమ్స్ సిసిరోలియో కంపోజ్ చేశారు. హేశం అబ్దుల్ వాహిద్ తో కలిసి ఆయన ఆలపించారు. రవితేజ శ్రీలీలపై చిత్రీకరించిన ఈ సాంగ్ కూడా అందరినీ ఆకట్టుకుంటోంది. చాలా బాగుందని నెటిజన్లు, సినీ ప్రియులు కామెంట్లు పెడుతున్నారు.లిరిక్స్, కంపోజిషన్, వాయిస్ అన్నీ బాగున్నాయని చెబుతున్నారు. చార్ట్ బస్టర్ సాంగ్




అంటూ ట్రెండ్ చేస్తున్నారు. విజువల్స్ చాలా రిచ్ గా ఉన్నాయని అంటున్నారు. రవితేజ, శ్రీలీల లుక్స్ సూపర్ అని కామెంట్లు పెడుతున్నారు. సినిమా కోసం వెయిటింగ్.. మంచి హిట్ అయ్యేలా ఉందని కూడా అంచనా వేస్తున్నారు.కాగా, పక్కా మాస్ కమర్షియల్ ఎలిమెంట్స్ తో రూపొందుతున్న ఆ సినిమాను శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్టైన్మెంట్స్, ఫోర్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. లక్ష్మణ్ బేరి, నితీష్ నిర్మల్ , రితు పి సూద్, కృష్ణ కుమార్, పాండు చిరుమామిళ్ల సహా పలువురు నటిస్తున్నారు. మరి సినిమా ఎలా ఉంటుందో చూడాలి.


# అన్నమయ్య మళ్లీ అక్కినేని హీరోనే..!



అక్కినేని ఫ్యామిలీ హీరోలు వారి ఫ్యాన్స్ ని సాటిస్ఫై చేసే సినిమాలే కాదు కొన్నిసార్లు ఫ్యాన్స్ కి షాక్ ఇచ్చే సినిమాలు కూడా చేస్తారు. ఏఎన్నార్ సినీ వారసత్వాన్ని నాగార్జున సక్సెస్ ఫుల్ గా కొనసాగిస్తూ వచ్చారు. నాగార్జున తర్వాత వారసులు నాగ చైతన్య, అఖిల్ కూడా తెరంగేట్రం చేసి వాళ్ల టేస్ట్ కి తగిన సినిమాలు చేస్తూ వస్తున్నారు. నాగ చైతన్య డిఫరెంట్ సినిమాలు అటెంప్ట్ చేస్తూ సక్సెస్ ఫుల్ జర్నీ కొనసాగిస్తున్నాడు. ఈ ఇయర్ వచ్చిన తండేల్ తో 100 కోట్ల క్లబ్ లో కూడా చేశాడు నాగ చైతన్య.రీసెంట్ గా నాగ చైతన్య ఒక స్పెషల్ ఇంటర్వ్యూలో పాల్గొన్నాడు. అందుకే తనకు అన్నమయ్య, శ్రీరామదాసు లాంటి సినిమాలు చేయాలని ఉందని వెల్లడించాడు. ఏ హీరోకి అయినా ఇలాంటి డ్రీం ప్రాజెక్ట్స్ చేయాలి అనే ఆలోచన ఉంటుంది. కానీ తనకు నాన్న చేసిన అన్నమయ్య తరహా సినిమాలు చేయాలని ఉందని అన్నాడు నాగ చైతన్య. అంతేకాదు నిన్నే పెళ్లాడతా, ఇంట్లో ఇల్లాలు వంటింట్లో ప్రియురాలు లాంటి సినిమాలు 100 సార్లు పైగా చూశానని.. ఆ సినిమాలు అంత ఇష్టమని.. ఎన్నిసార్లు చూసినా ఆ సినిమాలు బోర్ కొట్టవని అన్నాడు నాగ చైతన్య.తండేల్ తర్వాత విరూపాక్ష డైరెక్టర్ కార్తీక్ దండుతో సినిమా చేస్తున్నాడు చైతన్య. ఈ సినిమా కూడా థ్రిల్లర్ జోనర్ లోనే వస్తుందని తెలుస్తుంది. వృషకర్మ టైటిల్ తో రాబోతున్న ఈ సినిమా నెక్స్ట్ ఇయర్ రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు. ఈ సినిమాలో చైతన్య సరసన మీనాక్షి చౌదరి హీరోయిన్ గా నటిస్తుంది. చైతన్య కెరీర్ లో ఫస్ట్ టైం థ్రిల్లర్ సినిమా చేస్తున్నాడు.వృషకర్మ సినిమా షూటింగ్ ఆల్రెడీ జరుగుతుంది. ఈ సినిమా తప్పకుండా ఆడియన్స్ ని సర్ ప్రైజ్ చేస్తుందని అంటున్నారు. అక్కినేని 3వ తరంలో నాగ చైతన్య కెరీర్ ని సెట్ రైట్ చేసుకున్నాడు కానీ అఖిల్ మాత్రం కెరీర్ లో ఒక సాలిడ్ హిట్ కొట్టలేదు. తీసిన నాలుగు సినిమాల్లో ఒకటి జస్ట్ ఓకే అనిపించుకుంది. అందుకే లెనిన్ తో అఖిల్ కూడా కమర్షియల్ హిట్ అందుకోవాలని చూస్తున్నాడు.ఇక అన్నమయ్య, శ్రీరామదాసు లాంటి సినిమాలు చేయాలంటే అది అక్కినేని హీరోల వల్లే అవుతుంది. అది కూడా నాగార్జున మాత్రమే చేయాలని ప్రూవ్ చేసుకున్నాడు. ఐతే నాగ చైతన్య తర్వాత అలాంటి డివోషనల్ మూవీస్ చైతన్య చేస్తాడా లేదా అన్న డౌట్ ఉండేది. కానీ నాగ చైతన్యకు కూడా అలాంటి ఆలోచన ఉంది కాబట్టి తప్పకుండా ఫ్యూచర్ లో అలాంటి ఒక సినిమా చూసే ఛాన్స్ ఉంది.

# నాని ఈసారి నేషనల్ కాదు ఇంటర్నేషనల్..!

న్యాచురల్ స్టార్ నాని ది ప్యారడైజ్ సినిమా సెట్స్ మీద ఉన్న విషయం తెలిసిందే. దసరా తర్వాత మళ్లీ శ్రీకాంత్ ఓదెల కి ఛాన్స్ ఇచ్చిన నాని ఈసారి నెక్స్ట్ లెవెల్ ప్లాన్ తో వస్తున్నారని తెలుస్తుంది. ఈ సినిమాను సుధాకర్ చెరుకూరి భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. ది ప్యారడైజ్ సినిమాలో నాని జడల్ రోల్ లో సర్ ప్రైజ్ చేయబోతున్నాడు. సినిమా 1980 బ్యాక్ డ్రాప్ లో ఉంటుందని తెలుస్తుంది. ఐతే ఈ సినిమాలో బాలీవుడ్ యాక్టర్ రాఘవ్ జుయల్ విలన్ గా నటిస్తున్నాడు.రీసెంట్ గా ది బాడ్స్ ఆఫ్ బాలీవుడ్ సినిమాలో నటించాడు రాఘవ్. ఐతే నాని ది ప్యారడైజ్ పై రాఘవ్ చేసిన కామెంట్స్ సోషల్ మీడియాని షేక్



చేస్తున్నాయి. ది ప్యారడైజ్ సినిమా ఇంటర్నేషనల్ మూవీ అని అంటున్నాడు అతను. ఈ సినిమా కోసం అతను తెలుగు కూడా నేర్చుకుంటున్నాడట. ది ప్యారడైజ్ సినిమా తెలుగు సినిమాను గ్లోబల్ లెవెల్ కి తీసుకెళుతుందని అంటున్నాడు. యాక్టర్ గా తను డెడికేటెడ్ గా చేయాలనే ఉద్దేశంతో తెలుగు నేర్చుకుని మరీ సొంత డబ్బింగ్ చెప్పేందుకు సిద్ధమవుతున్నాడట రాఘవ్.సినిమా పట్ల అతనికి ఉన్న కమిట్మెంట్ ఇంప్రెస్ చేస్తుంది. ఇక నాని మరోసారి తన మాస్ స్టామినాతో ఆడియన్స్ ని సర్ ప్రైజ్ చేయనున్నాడు. నాని, శ్రీకాంత్ ఓదెల ఇద్దరు కలిసి మరోసారి మ్యాజిక్ చేస్తారని చెప్పడంలో సందేహం లేదు. ఐతే ది ప్యారడైజ్ సినిమాలో హీరోయిన్ ఛాన్స్ ఎవరు అందుకున్నారు అన్నది ఇంకా క్లారిటీ రాలేదు. నాని పిలవాలే కానీ ఏ హీరోయిన్ అయినా చేసేందుకు రెడీ అంటుంది. నాని ఆల్రెడీ ఆమధ్య ఒక అవార్డ్ ఫంక్షన్ లో నెక్స్ట్ శ్రీకాంత్ షర్ట్ వెనుక ఉన్న కాకి ఈ అవార్డులన్నీ ఎత్తుకెళ్తుందని అన్నాడు.సో నాని సినిమా సెట్స్ మీదకు వెళ్లడానికి ముందే అది ఫిక్స్ అయ్యాడన్నమాట. నాని ది ప్యారడైజ్ సినిమా 2026 మార్చి 26 రిలీజ్ లాక్ చేశారు. ఎట్టి పరిస్థితుల్లో అనుకున్న డేట్ కి తీసుకొచ్చేలా ప్లాన్ చేస్తున్నారు. నాని ప్యారడైజ్ లో కలెక్షన్ కింగ్ మోహన్ బాబు కూడా నటిస్తున్నారు. సినిమాలో ఆయన విలన్ అని తెలిస్తుండగా మళ్లీ రాఘవ్ జుయల్ ని కూడా దించుతున్నాడు శ్రీకాంత్ ఓదెల. ఈ సినిమాలో యాక్షన్ సీన్స్ కూడా నెవర్ బిఫోర్ అనిపించేలా ఉంటాయని టాక్.

# అనుకోకుండా జరిగిపోయింది.. కొంపతీసి ఎంగేజ్మెంట్ గురించా?

నేషనల్ క్రష్ గా భారీ పాపులారిటీ సొంతం చేసుకున్న రష్మిక మందన్న గత కొంతకాలంగా విజయ్ దేవరకొండతో రిలేషన్ లో ఉంది అంటూ వార్తలు వినిపించాయి.. కానీ ఈ విషయంపై ఈ జంట అధికారికంగా స్పందించలేదు. దీనికి తోడు అక్టోబర్ 3వ తేదీన అత్యంత సన్నిహితులు, కుటుంబ సభ్యుల మధ్య రహస్యంగా నిశ్చితార్థం చేసుకున్నారు అంటూ వార్తలు వస్తున్నాయి. దీనిని కూడా అధికారికంగా ప్రకటించలేదు. దీనికి తోడు నిశ్చితార్థం తర్వాత విజయ్ దేవరకొండ పుట్టపర్తిలో దర్శనమిచ్చారు. అక్కడ ఆయన స్థానికుల నుంచి బొకే అందుకుంటున్న ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో ఆయన చేతికి ఉన్న ఉంగరం కూడా ఇప్పుడు వార్తల్లో నిలిచింది.ఇదిలా ఉండగా ఇప్పుడు తాజాగా రష్మిక మందన్న అనుకోకుండా జరిగిపోయింది అంటూ చేసిన ఒక కామెంట్ అందరిలో మళ్లీ అనుమానాలు రేకెత్తించింది. కొంపతీసి ఎంగేజ్మెంట్ గురించి ఈమె మాట్లాడిందా అంటూ తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. మరి రష్మిక దేని గురించి ఈ కామెంట్ చేసింది అనే విషయం ఇప్పుడు చూద్దాం.. అసలు విషయంలోకి వెళ్తే.. తాజాగా రష్మిక మందన్న నటిస్తున్న థామా నుండి విడుదలైన ఒక పాట గురించి ఈ కామెంట్ చేసినట్లు తెలుస్తోంది. ఇటీవల థామా నుంచి "నువ్వు నా సొంతమా" అనే పాట విడుదలై ఆకట్టుకుంది. ఇందులో రష్మిక తన అందంతో డాన్స్ మూమెంట్స్ తో అందరినీ అబ్బురపరిచింది. తాజాగా ఈ పాట వెనుక ఉన్న రహస్యాన్ని ఆమె వెల్లడించింది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM